

2వ పేజీలో..

## మహనీయుల జీవిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**


భువనగిరి, జులై 4 ప్రభాతవార్త

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్దంతి , కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,,


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 05, జులై 2025 16 పేజీలు




# ఇంటిగ్రేటెడ్‌కు.. ఇంపార్టెన్స్

**ప్రతి నియోజకవర్గంలో రెండు పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం**

**రెండో విడత ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు పై ఫోకస్**

**పది, ఇంటర్ కు ఓకే బోర్డు ఏర్పాటుపై అధ్యయనం**

**ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం**

**వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలకు చర్యలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టపరిచేందుకు గాను ప్రత్యేక చర్యలు చేపట్టింది. పేద విద్యార్థుల సంక్షేమం దృశ్య ఇప్పటికే సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటుతోపాటు ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్యను కల్పిస్తుంది. లక్షలాదిమంది పేద విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరి చదువుకొని ఉన్నతులుగా తీర్చిదిద్దబడుతున్నారు. సంక్షేమ గురుకుల పాఠశాలలతో పాటు కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించి చదువులో రాణించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే మరోవైపు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తూ పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వము కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి నియోజకవర్గానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

2 లో..

మొదటి విడతలో పలు నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించేందుకు గాను నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రగతిలో ఉన్నాయి. ఈ క్రమంలోనే నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల మూడున విద్యాశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గం లో బాలురకు ఒకటి, బాలికలకు ఒక ఇండియా ఇంటి గ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించారు. దీంతో పేద విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య మరింత చేరువ కానుంది. మొదటి విడతలో ప్రకటించిన పాఠశాలలకు సంబంధించి స్థలాల సేకరణ పూర్తి చేశారు. పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపనలు కూడా చేయడం జరిగింది. పనులు ప్రగతిలో ఉన్నాయి. ఇక రెండో విడత పాఠశాలలపై

## సాగర్‌ను సందర్శించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 4

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం నాడు కేంద్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం మరియు పర్యవేక్షణ నిర్వహణ బృందం సభ్యులు సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును సందర్శించారు. అనంతరం బుద్ధ వనమును సందర్శించిన ఈ బృందం బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలు ఘటించారు.. ఆపైన బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించి మహాస్తుపంలోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు గడిపారు. ధ్యాన మందిరంలోని బుద్ధ భగవానుని వద్ద బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



2 లో..

# స్వామివారి సేవలో.. సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్

2 లో..



**పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చక స్వాములు**

**శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోవడం అదృష్టం అదృష్టం : సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్**

యాదగిరిగుట్ట జూలై 4 ప్రభాతవార్త

అత్యంత శక్తివంతమైన దైవిక క్షేత్రంలో ఒకటైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో దర్శించి పాంచనారసింహ స్వామి వారి ఆశీస్సులు పొందడం తన అదృష్టమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆయన దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. ఆలయ నిర్మాణము సాంప్రదాయంలో నిర్వహణ

# ఇంటిగ్రేటెడ్‌కు ఇంపార్టెన్స్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వము దృష్టి సారించి స్థలాలను సేకరించేందుకు సమీక్ష సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ జిల్లా మినహాయిస్తే మిగిలిన 105 నియోజకవర్గాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించిన సంగతే తెలిసిందే. ప్రస్తుతము నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో స్థలాల సేకరణ పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ప్రతి యంగ్ ఇండియా పాఠశాలలో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతేకాకుండా పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రతివారం నిర్మాణ పనులకు సంబంధించి నివేదికలను సమర్పించాలని సూచించడంతో ఇక పనులు వేగవంతం కానున్నాయి. మొదటి విడత, రెండో విడతలో పాఠశాలల నిర్మాణానికి గాను టెండర్లను ఆహ్వానించి పనులు ముమ్మరం చేసే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పటికే సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, హుజూర్నగర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణ పనుల కు శంకుస్థాపన చేశారు. పనులు కొనసాగుతు న్నాయి. ఇక ఒక్కొక్క నియోజకవర్గంలో రెండు పాఠశాలల చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 24 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మాణానికి నోచుకోనున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నాటికి వీటిని ప్రారంభించే దిశగా ప్రభుత్వము, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆధునిక సాంకేతిక వసతులను విద్యార్థులకు కల్పించేలా పాఠశాలల భవనాలను నిర్మిస్తున్నారు. 20 నుంచి 25 ఎకరాల స్థలంలో ఈ పాఠశాలల నిర్మాణము మొదటి విడతలో కొనసాగుతుంది. రెండో విడతలో కూడా ఇదే విధానాన్ని కొనసాగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత శాతము తగ్గుతున్న నేపథ్యంలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించింది. పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతము ఆశాజనకంగా ఉండగా ఇంటర్మీడియట్లో తగ్గడానికి కారణాలు ఏమిటని దీనిని అధిగమించేందుకు అధికారులు, లెక్చరర్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో చర్యలు చేపట్టారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్ దశ కీలకమైనది. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇక చదువు విషయంలో వెనకబడేందుకు అవకాశం ఉండదు. ఈ నేపద్యంలోనే ఇంటర్మీడియట్లో విద్యార్థులంతా పుట్టిన అయ్యేలా అధికారులు, లెక్చరర్లు దృష్టి సారించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు హాజరు శాతము క్రమం తప్పకుండా ఉండేలా నూరు శాతము ఉత్తినేత సాధించాలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా 9 నుండి 12వ తరగతి వరకు విద్యా విధానంపై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. నివేదికల సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లకు వేరువేరుగా బోర్డులు లేకుండా ఒకే బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ విషయమై కూడా రాష్ట్ర ప్రభుత్వము దృష్టి సారించింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ కు వేరువేరుగా బోర్డులు లేకుండా ఒకటిగా చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలను ఆదేశించింది. దేశంలో 8 రాష్ట్రాలలో మాత్రమే పదవ తరగతి, ఇంటర్మీడియట్ కు వేరువేరుగా బోర్డులు ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాలలో ఒకే బోర్డు ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో బోర్డులు వేరువేరుగా ఉన్నాయి. ఒకే బోర్డు ఉండాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించడంతో విద్యాశాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకే బోర్డు కిందికి పదవ తరగతి ఇంటర్మీడియట్ తెచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం 12వ తరగతి వరకు పాఠశాల విద్యాశాఖలోనే ఉండాలి. దేశవ్యాప్తంగా అన్ని బోర్డుల పరిధిలో ఒకే విధంగా ఒకే ప్రమాణాలతో ప్రశ్నాపత్రాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. సీబీఎస్ఈ లో 20 మార్కులకు అంతర్గత మార్కులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ విధానము అమలు చేస్తుండగా తెలంగాణలో ఎందుకు తొలగించారని కేంద్ర ప్రభుత్వము ప్రశ్నించింది. అంతేకాకుండా వృత్తివిద్యకు కూడా పాఠశాలల్లో ప్రాధాన్యత కల్పించి ధ్రువపత్రాలను అందజేయాలని అందుకుగాను బోర్డుల్లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కేంద్ర ప్రభుత్వ సూచనలు అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేయాల్సిన అవసరం నెలకొంది. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం రెండు బోర్డులు ఒకే గొడుగు కిందికి రానున్నాయి. ఇంటర్మీడియట్ కూడా పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉండాలని నూతన విద్యా విధానం పేర్కొనడంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేయక తప్పదని పలువురు అధికారులు అంటున్నారు.



## మహనీయుల జీవిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజెటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్యామ్ సుందర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్ మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్

(మొదటి పేజీ తరువాయి..)



పారిశుభ్రత అద్భుతంగా ఉందని ప్రశంసించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకుంటున్నట్టు చెప్పారు. అంతకుముందు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శుక్రవారం సుప్రీంకోర్టు జడ్జీ జస్టిస్ సూర్యకాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జడ్జిని ఆలయ ఈవో, కమిషనర్ ఎస్. వెంకట్రావ్ ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు గావించారు. పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఆలయంలోకి సాంప్రదాయంగా అర్చకులు మంత్రోచ్ఛారణలు చేయగా అధికారులు స్వాగతం పలికారు. మొదటగా ధ్వజస్తంభం వద్ద దర్శనం చేసుకున్న జడ్జి, ప్రధాన ఆలయంలోని స్వయంభుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోత్రనామార్చనలు సువర్ణ పుష్పార్చనలతో జడ్జికి ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీ స్వామివారి విశేష శాలువా పూలదండతో సత్కరించారు. ఆలయముఖ మంటపంలో వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేయగా, స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం ఆలయ ఈఓ వెంకట్రావు అందజేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో పాటు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ భరత్ పరషార్, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు పంచాక్షరి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు, పిసిపి ఆకాంక్ష, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవి లత యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డిఓ కృష్ణారెడ్డి దేవస్థాన డీఈవో దోర్బల భాస్కర శర్మలు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి**

**గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు**

**మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, బ్యూరో జూలై 04, ప్రభాత వార్త:

మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎస్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్మిన సేవించిన కఠిన చర్యలు: డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి

### గరిడేపల్లి మండల శివారులో గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్న పోలీసులు

**హుజూర్నగర్ (గరిడేపల్లి), జూలై 4, ప్రభాతవార్త :** గంజాయి అమ్మినా, సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడు డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. హుజూర్నగర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇటీవల కోదాడు సబ్ డివిజన్ పరిధిలో మాదకద్రవ్యాల కేసులు నమోదు అవుతుండటం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వాడటం ఎంత ప్రమాదకరమో తెలియచేసే విధంగా ఎన్నో ప్రదర్శనలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ గంజాయి విక్రయాలు జరగటం, కేసులు నమోదు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా నివారించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగాలని ఆయన కోరారు. ప్రధానంగా యువత డ్రగ్స్ బారిన పడి గాడి తప్పుతున్నారని, చేతులారా తమ భవిష్యత్తును జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ డ్రగ్స్ నివారణ పై ఎన్నో చర్యలు చేపడుతున్నప్పటికీ, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల అనుసరిస్తున్న మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అప్పుడే కొంత మేరకు




మాదకద్రవ్యాల నియంత్రణ జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సమాజంలో ఈ స్పీడ్ యుగంలో యువత చెడును తొందరగా అలవర్చుకుంటున్నారని అలాంటి దురాలవాట్లకు దూరంగా ఉండే విధంగా కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం శివారులో కల్వపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది వెళ్లి పట్టుకున్నారని తెలిపారు. అక్కడ ముగ్గురు వ్యక్తులు గంజాయి పంచుకుంటున్నారని, వారి నుంచి 330 గ్రాముల గంజాయి ఒక పల్సర్ బైక్, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు ముగ్గురు వ్యక్తులు చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన గణపవరపు శ్రీకాంత్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలుసుకొని అతన్ని కూడా పట్టుకున్నట్లు తెలిపారు. శ్రీకాంత్ నెల రోజుల క్రితం సీలేరు వెళ్లి కార్తీక్ వ్యక్తి నుంచి 8 వేల రూపాయలతో 4 కేజీల గంజాయిని కొనుగోలు చేసుకుని వచ్చినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన గంజాయిలో కొంత త్రాగి మరికొంత అమ్మినట్లు తెలిపారు. గత నెల 29న బోట్ల బాలకృష్ణ, షేక్ నజీర్, కొప్పుల శ్రీకాంత్ అనే వ్యక్తులకు విక్రయించినట్లు తెలిపారు. అదే వ్యక్తులకు శుక్రవారం కూడా 3000 రూపాయల విలువ గల గంజాయి ని విక్రయించాడని తెలిపారు. కొనుగోలు చేసిన ముగ్గురు వ్యక్తులు గరిడేపల్లి మండలంలోని కల్వపల్లి వెళ్లే మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద తెచ్చిన గంజాయిని పంచుకుంటుండగా తమ సిబ్బంది పట్టుకున్నట్లు డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి వివరించారు. గంజాయి పంచుకుంటున్న ముగ్గురు వ్యక్తుల్లో ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట గ్రామానికి చెందిన బోట్ల బాలకృష్ణ, హుజూర్నగర్ పట్టణంలోని పాత గోదాం బజారుకు చెందిన షేక్ నజీర్, హుజూర్నగర్ మండలంలోని గోవిందా పురం గ్రామానికి చెందిన కొప్పుల శ్రీకాంత్ లుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు. బేతవోలు గ్రామానికి చెందిన గణపవరపు శ్రీకాంత్ నుంచి రెండు కేజీల 30 గ్రాముల గంజాయిని, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం నలుగురు వ్యక్తుల నుంచి సుమారు 58 వేల 750 రూపాయల విలువగల రెండు కేజీల 350 గ్రాముల గంజాయిని, రెండు సెల్ ఫోన్ లను, ఒక పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీన పరచుకుని నిందితులను రిమాండ్ కు పంపించినట్లు ఆయన వివరించారు. సమావేశంలో హుజూర్నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, పోలీస్ సిబ్బంది నాగరాజు, శంభయ్య, సురేష్, నగేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కడుపు నొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

*చిట్యాల రూరల్, జూలై 04 ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో కడుపు నొప్పి భరించలేక ఓ యువకుడు క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎలికట్టె గ్రామానికి చెందిన జక్కులి మత్స్యగిరి (22) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. శుక్రవారం ఉదయం పశువులను తోలుకొని వ్యవసాయ బావికి వెళ్లిన అతను నొప్పి తీవ్రతను తట్టుకోలేక అక్కడే ఉన్న క్రిమిసంహారక మందును తాగాడు. తద్వారా విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేయగా, వారు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మత్స్యగిరి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుడి భార్య మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

### విద్యుత్ ఘాతానికి 7 గేదెలు మృతి

*నడిగూడెం, జూలై 4, ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం ఊర చెరువు వద్ద విద్యుత్ షాక్ తో శుక్రవారం ఏడు గేదెలు మృతి చెందాయి. బూతుకూరి రామిరెడ్డికి చెందిన మూడు గేదెలు, బంక శంకర్ కు చెందిన ఒక గేదె, తోడేటి శ్రీను కు చెందిన1 గేదె, నేలమర్రి శ్రీనుకు చెందిన రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధితులు తెలిపారు. ఈదురు గాలులకు వ్యవసాయ భూముల్లో విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మేత మేసేందుకు గేదెలు వెళ్ళగా తీగలు తగలడంతో విద్యుత్ ఘాతానికి అక్కడికక్కడే 7 గేదెలు మృతి చెందాయి . వీటి విలువ సుమారు 10 లక్షల రూపాయల వరకు ఉంటుందని రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు సబ్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పరిహారం ఇప్పించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

### బహిరంగ సభకు తరలివెళ్లిన అనుముల మండల కాంగ్రెస్ నాయకులు..

*హాలియా, ప్రభాతవార్త, జూలై 4:*

హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో శుక్రవారం జరిగే బహిరంగ సభకు అనుముల మండల కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్ళినారు. ఈ సందర్భంగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారనిన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కార్యవర్గం నాయకులు ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం గురించి తెలిపారు. కార్యక్రమంలో హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, అనుముల మాజీ సర్పంచ్



జూపల్లి శ్రీనివాసులు, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మజాహర్ మోహినిద్దీన్, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు పాండు నాయక్, డైరెక్టర్ గౌస్, నకిరేకంటి సైదులు, అన్వర్, నాగేంద్ర నాయక్, రామలింగయ్య, షకీల్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

*పెద్దవూర జూలై 4 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగులు పిలుపునిచ్చిన నేపథ్యంలో పెద్దవూర మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పెద్దవూర మండల యూత్ అధ్యక్షులు మెండే సైదులు యాదవ్ ను శుక్రవారం అరెస్ట్ చేసి పెద్దవూర పోలీస్ స్టేషన్ కి తరలించారు. తరలించిన వారిలో తుడుం రాకేష్, పెద్దవూర మండల్ వైస్ ప్రెసిడెంట్ బట్టు గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్ను వెంక రెడ్డి, పెద్దవూర గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస చారి, చినపాక రమేష్, జోగు రమేష్, కట్టెబోయిన ఉదయ్ కిరణ్, అంజి, జూపల్లి మధు, కాన్సాని వంశీ, జానపాటి రాము తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు

### స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, జూలై 4:*

హాలియా మున్సిపాలిటీ ప్రధాన సెంటర్లో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షుడు కొండూరు శోభన్ బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ ఇన్చార్జ్ కొండూరు శోభన్ బాబు, రీజన్ చైర్మన్ బచ్చు సతీష్, గందె మహేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకునూరి సత్యనారాయణ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె గౌస్ బాబా, రమణయ్య, రేపాల వెంకన్న, కొండూరు వెంకటేశ్వర్లు, గార్లపాటి మహేష్, కేశ శేఖర్, కట్ట మనోహర్, రేపాల సంతోష్, ఆర్యవైశ్య సంఘ నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### సాగర్ ఎడమ కాలవకు నీటి విడుదల

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 4*



తాగునీటి అవసరాల కొరకు శుక్రవారం నాడు 1000 సెక్యులర్ నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా నాగర్ సాగర్ డ్యాం స్ ఇ మల్లికార్జున రావు ఆదేశాల మేరకు 1000 సెక్యులర్ నీటిని ఆలేరు రిజర్వే పరిధిలోని తాగునీటి అవసరాలకు నిమిత్తం విడుదల చేస్తున్నట్టు చెప్పారు క్రమేపి మూడువేల సెక్యులర్ నీటిని విడుదల చేయ అన్నట్లు తెలిపారు ఈ నీటిని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు

## రేపాల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

*మునగాల జూలై 4 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానికి విధులకు హాజరయ్యి రోగులకు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేయాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు .ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సమయానికి అందించాలని,డయేరియాన్నుచి నివారించడానికి జింకు మాత్రలు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇప్పించాలన్నారు.ఆస్పత్రి ఆవరణలో ఎక్కువగా మొక్కలు నాటించాలని తెలిపారు. రోగుల నుండి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్వో జయా మనోహరీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రేపాల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సునీత, ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్ ఏఎన్ఎం బి పద్మ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి

*మఠంపల్లి జూలై 04 ప్రభాతవార్త.*



గిరిజనుల తరతరాలుగా పవిత్రంగాజరుపుకునే శీతా, తీజ్ పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించాలి అని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు నాగేశ్వరావు నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ మంగ రాథోడ్ కు అందజేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ గిరిజనులు లంబాడీలు, అత్యంత భక్తిశ్రద్ధలతోపవిత్రంగా జరుపుకునే శీతల, తీజ్, పండుగలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనేరాష్ట్ర పండుగ లుగా గుర్తించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలోతు పాండు నాయక్ అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో గిరిజన నాయకులు, భూక్య తులసినాయక్, రమవత్ చాందు నాయక్, సౌదాసోత్ పాండు నాయక్, మాలోత్ వెంకటేష్ నాయక్, మూడవత్ వి భాయ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జులై 04 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచు లక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసిం హస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు . ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*చండూరు,4జులై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన దోటి వెంకయ్య అనారోగ్యంతో మరణించగా, ఆయన పార్థీవదేహానికి చండూరు మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.తక్షణ సాయంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆయన వెంట గండూరి నగేష్,దోటి యాదయ్య,బొమ్మరగోని ఆంజనేయులు,కృష్ణయ్య,బొమ్మరగోని సైదులు,పులకరం వెంకన్న,వెంకన్న

## కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా గాంధీ



*.కోదాడ, జులై 4, ప్రభాతవార్త:*

కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ పిడమర్తి గాంధీ ఎన్నికయ్యారు. స్థానిక వాగ్దేవి కళాశాలలో శుక్రవారం మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గాంధీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సహకరించిన మీడియా పెద్దలకు కృతజ్ఞతలు తెలియపరిచారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల కు తెలియచేసి పరిష్కారం అయ్యేలా చొరవ చూపిస్తానన్నారు. అందరిని సమన్వయ పరిచి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్రావు, కుడుముల సైదులు, చింతలపాటి సురేష్, వెంకటనారాయణ, గంధం రాము, తోటపల్లి నాగరాజు, శ్రీకాంత్, లక్ష్మణ్, మధు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, పడిశాల నాగరాజు, మార్కాపుడి సంపత్, వాసు, నజీర్, సత్యరాజు, రామారావు, సునీల్, బుచ్చి రాములు, సతీష్, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కమిటీలు వేయాలి

*నడిగూడెం, జూలై 4, ప్రభాతవార్త:*

ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు వేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విపరీతంగా ఫీజులు వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులపై భారం పడుతుందన్నారు. అధిక ఫీజుల వసూలు చేయడాన్ని నియంత్రించడంలో ప్రభుత్వము విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరము ఫీజులను పెంచుతూ పోతుండడంతో తల్లిదండ్రులపై భారం పడుతుందని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చూడాలన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి.



*కోదాడ, జులై 4, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రైతులందరు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని చిమిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మట్టపల్లి మహేష్ తెలిపారు. శుక్రవారం కూచిపూడి తండ లోని గ్రామ పంచాయతి లో తండ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం వలన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తో పాటు పీఎం కిసాన్, పంటలభీమా, సబ్సిడీ పథకాలు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో హాజీ నాయక్, లక్య నాయక్ మరియు తండ రైతులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలి

*మునగాల జులై 4 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ లో కి శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా వరద నీరు రావడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిందని ప్రభుత్వం తక్షణమే నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసి వానాకాలం వ్యవసాయ షెడ్యూల్ ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల .వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభం కావటం వల్ల నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతాంగం నారుమల్లు పోసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలని కోరారు. షెడ్యూల్ రాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. తక్షణమే ఎన్ఎస్పి అధికారులు స్పందించి షెడ్యూల్ ఖరారు చేయాలన్నారు.




## అమ్మ చేతి ఆహారం అమృతంతో సమానం



*నడిగూడెం, జూలై 4, ప్రభాతవార్త:*

మండలం లోని తెల్లబెల్లి ప్రాథమిక పాఠశాలవిద్యార్థిని విద్యార్థులకు పేరెంటింగ్ వాల్యూ గుడ్ ఫుడ్ అనే అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు.ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత విద్యార్థులకి అర్థమయ్యే విధంగా వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే అమ్మ చేతి ఆహారం తీసుకోవాలని మసాలా ఫుడ్ జంక్ ఫుడ్ కేక్ పిజ్జాలు వంటివి తినకూడదని వివరంగా కథలు రూపంలో పిల్లలకి అర్థమయ్యే విధంగా వివరించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నందున గౌరవించాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడతారని స్కూల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలి ఉన్నత స్థితికి ఎదగాలంటే ఉపాధ్యాయులు ఎంతగానో శ్రమించి విద్యార్థులకు బోధిస్తున్నందున తల్లిదండ్రులని గురువులను గౌరవించాలని పిల్లలకు అర్థమయ్యే విధంగా కథల రూపంలో వివరించారు. నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉన్నారంటే మంచి ఆహారంతో ఆరోగ్యంగా ఉండాలని పెద్దలను గౌరవించాలని సమాజానికి దేశానికి ఉపయోగపడే పౌరులుగా తయారు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎస్ స్వరూప ఝాన్సీ మాట్లాడుతూ ఇలాంటి ట్రైనర్స్ విద్యార్థులలో మార్పు తీసుకొచ్చే విధంగా మున్ముందు తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

*నడిగూడెం, జూలై 4, ప్రభాతవార్త:*

బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.7,200 కోట్లు ఫీజు బకాయిలు విడుదల చేయకుండా 18 నెలలుగా పెండింగ్లో ఉంచారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రయత్నిస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి విద్యార్థులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతున్నారు.

## విద్యార్థుల నమోదు పెంచాలి

*నడిగూడెం, జూలై 4, ప్రభాతవార్త:*



ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్య అధికారి భాను నాయక్ కోరారు. శుక్రవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇప్పటివరకు కళాశాలలో 165 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ డిఐ ఈవో కు వివరించారు. ప్రతి గ్రూపులో విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలని ఈ సందర్భంగా నిర్వహించిన అధ్యాపకుల సమావేశంలో సూచించారు. ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాలను విద్యార్థులకు వివరించి కళాశాలలో నమోదు శాతాన్ని పెంచాలని కోరారు. జిల్లాలో 3500 అడ్మిషన్స్ చేయాలని లక్ష ్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నడిగూడెం కళాశాలలో 165 అడ్మిషన్లు నమోదు పట్ల ప్రిన్సిపాల్ అధ్యాపకులను అభినందించారు. అడ్మిషన్ల సంఖ్యను 250 వరకు పెంచాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు

# దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

*బీబీనగర్, జులై 4 ప్రభాతవార్త:*

తెలంగాణ రైతాంగ ఆయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, భువనగిరి మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు, పిట్టల అశోక్, సోం రమేష్ కురుమ, గూదే శ్రీశైలం, కడెం సాయిలు, సోమారం శంకర్, గుంటుపల్లి లక్ష్మీ మ్మనారాయణ, జక్కి నగేష్, మంచాల




అనిల్, రాజ మల్లేష్, ఎండి మున్న, శివకుమార్, సత్యనారాయణ గౌడ్, రాజేశ్వర్, సోమ గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని నెమరగొముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి బాలరాజు మరణించాక వారి కుటుంబాన్ని పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు.

# హైకోర్టు జడ్జిగా కొండమడుగు వాసి

*బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త:*

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చత్రఖానిగూడెనికి చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి పేరును సిఫార్సు చేశారు ఈ మేరకు సుప్రీంకోర్టు నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వాకిటి రామకృష్ణారెడ్డి 1970 సెప్టెంబర్ 14న జన్మించారు. అతని తల్లిదండ్రులు వాకిటి జయలక్ష్మి మ్మ, బాల్ రెడ్డి లు వారిది వ్యవసాయ కుటుంబం. తల్లి జయలక్ష్మి మ్మ గృహిణి కాగా తండ్రి రాజకీయ నేపథ్యం కలిగిన వ్యక్తి. సర్పంచిగా పలుమార్లు, జెడ్పిటిసిగా ఒక మార్ పని చేశారు. రామకృష్ణారెడ్డికి ఒక అక్క శ్యామల, అన్న వాకిటి కొండా వెంకట్ రామ్ రెడ్డి లు ఉన్నారు. రామకృష్ణారెడ్డి భార్య ప్రణతి, ఇద్దరు కూతుర్లు ఐశ్వర్య, అమూల్య లు ఉన్నారు. ప్రస్తుతం నార్సింగి మంచిరేవుల లో నివాసం ఉంటున్నారు. కొండమడుగులో ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకొని,



బీబీనగర్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి వరకు చదివారు. భాగ్యనగర్ జూనియర్ కళాశాలలో పూర్తిచేసుకుని నిజాం కళాశాలలో డిగ్రీ, మాస్టర్ డిగ్రీ పూర్తి చేసుకొని ఎల్.ఎల్.బి పూర్తి చేసుకుని1998 లో న్యాయవాదిగా ఎన్ రోల్ అయ్యారు. ఏ. అనంతసేన్ రెడ్డి వద్ద జూనియర్ గా పనిచేశారు. 2005 నుంచి స్వతంత్ర ప్రాక్టీస్ ప్రారంభించారు. రంగారెడ్డి, సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు తో పాటు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు వినిపించారు. రాజ్యాంగ, సివిల్, క్రిమినల్, రెవెన్యూ, ట్యాక్స్, ఫ్యామిలీ, కంపెనీ కేసుల్లో సమర్థులు. ఇప్పటివరకు 1000 పిటిషన్లకు పైగా దాఖలు చేశారు. 201617 లో తొలి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈడీ స్టాండింగ్ కౌన్సిల్ గా విధులు నిర్వహిస్తున్నారు. న్యాయవాదుల కోటా నుండి రామకృష్ణారెడ్డికి అవకాశం కలగడం పట్ల న్యాయవాదులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డి హైకోర్టు జడ్జిగా ప్రకటించడంతో సొంత గ్రామం కొండమడుగు లో సంబరాలు సంబరాలు అంటాయి. తమ గ్రామానికి చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల అభినందనలు తెలిపారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కలిసిన నాయకులు

*రామన్నపేట, జూలై 4 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రామచంద్రరావును శుక్రవారం స్థానిక బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెగంటి వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర చారి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని నూతన రాష్ట్ర పార్టీ రథసారథి రామచందర్రావు సూచించినట్లు వారు తెలిపారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, నకిరేకంటి సుదర్శన్ ,కూనూరు సుధాకర్, గుండాల అంజయ్య, రాజన్న గారి రమేష్, డోగిపర్తి భాస్కర్, కడారి వెంకటేష్ యాదవ్, గుంటోజు కృష్ణమాచారి ,తాటిపాముల లింగస్వామి, ఏలూరు రవి ,సుర్వి హరిబాబు యాదవ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తాచాటాలి

*రామన్నపేట, జూలై 4 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి!! యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు.!!శుక్రవారం సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి అధ్యక్షతన నిర్వహించి!!నసిపిఐ!!మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడా రు.!!ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని, ఉద్యమించే కమ్యూనిస్టులను ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడతారన్నారు. కులం, మతం, డబ్బు ప్రలోబాలకు లొంగి ఐదు సంవత్సరాల భవితవ్యాన్ని తాకట్టు పెట్టొద్దన్నారు. మండలంలో గతంలో ప్రజాప్రతినిధులుగా గెలుపొంది అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేశామని, ప్రజలు సిపిఐ పార్టీపై!!నమ్మకం ఉందని!!ఆశాభావం వ్యక్తం చేశారు.!!గ్రామస్థాయిలో పార్టీ!!సంస్థాగతంగా!!బలోపేతం చేయాలన్నారు.!!అర్హులైన వారందరికీ రేషనకార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కోరారు.!!మండలంలో చిన్న నీటి వనరులై!!నధర్మారెడ్డి పల్లి, బూనదిగాని కాల్వలు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ!!మండల కార్యదర్శి ఉట్కూరి!!నర్సింహ్మా, సహాయ కార్యదర్శి కల్లెం రామ్ చందర్, యాదగిరి, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, కడమంచి జగన్నాథం, ఉట్కూరు కృష్ణ, సిహెచ్ మల్లేశం, సల్ల సీతారాములు, మల్లయ్య, మీసం గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు నుండి ప్రభుత్వ బడికి మెరుగైన అడ్మిషన్లు వచ్చాయి

*రామన్నపేట, జూలై 4 ప్రభాతవార్త*



మండలంలో నిర్వహించిన ముందస్తు బడిబాట అలాగే జూన్ లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట వలన కొంతమేర సత ఫలితాలి తాలొచ్చా యని మండల విద్యాధికారి గవ్వజ్యోతి స్పష్టం చేశారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తల్లిదండ్రులలో ప్రభుత్వ బడులపై నమ్మకం పెరగడం సంత ోషదాయకమని, ప్రైవేటు బడుల నుండి ప్రభుత్వ బడులకు అడ్మిషన్లు మెరుగయ్యాయని, రామన్నపేట మండలం లోని ప్రభుత్వ బడులకు ఈ సారి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేటు పాఠశాలల నుండి 249 అడ్మిషన్లు, ప్రభుత్వ పాఠశాలల నుండి 420 అడ్మిషన్లు, మొత్తంగా 669 అడ్మిషన్లు వచ్చాయని మండల విద్యాధికారి జ్యోతి తెలిపారు. వీటిలో ముఖ్యంగా మునిపంపుల కాంప్లెక్స్ పరిధిలోని ఇస్కిళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రైవేటు మరియూ ప్రభుత్వ అడ్మిషన్లు కలిపి 125 అడ్మిషన్లు వచ్చాయని, కక్కిరేణి ప్రాథమిక పాఠశాల కు 44 అడ్మిషన్లు, మునిపంపుల ఉన్నత పాఠశాలకు 31 అడ్మిషన్లు, ఇంద్రపాలనగరం కాంప్లెక్స్ పరిధిలోని ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలకు 39 అడ్మిషన్లు, వెల్లంకి ఉన్నత పాఠశాలకు 34 అడ్మిషన్లు, వెల్లంకి ప్రాథమిక పాఠశాలకు 37 అడ్మిషన్లు, రామన్నపేట కాంప్లెక్స్ పరిధిలోని రామన్నపేట హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాలకు 37 అడ్మిషన్లు, గవర్న మెంట్ ఉన్నత పాఠశాలకు 26 అడ్మిషన్లు, రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలకు 24 అడ్మిషన్లు, కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాలకు 18 అడ్మిషన్లు, సిరిపురం ప్రాథమిక పాఠశాలకు 17 అడ్మిషన్లు వచ్చాయని, ఇంకా అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా మండలంలోని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, పోషకాలతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయుల బోధన లభిస్తుందని, విద్యార్థి సమగ్రాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ బడులలోనే తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు.




# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి జైపాల్ రెడ్డి ఆర్థిక సహాయం

*బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త:*



మండలంలోని పడమటి సోమారం గ్రామంలో శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నూతన ఆలయ నిర్మాణం కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వాకిటి అంజిరెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తలబోయిన జంగయ్య యాదవ్, బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తలారి గణేష్, ఎర్రబోతు భాస్కర్, ఎస్. భాస్కర్ రెడ్డి, వాకిటి ఉపేందర్ రెడ్డి, ఆల్వ సురేందర్ రెడ్డి, జి. బిక్షపతి, ఏ. బలరాం, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమర గోలి పింగల్ రెడ్డి

*బీబీనగర్, జులై 4 ప్రభాతవార్త:*

భూస్వాములు, దొరల అరాచకాలనుంచి ప్రజల విముక్తి కోసం వీరోచితమైన పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్మృతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించిన దొరల, భూస్వాముల అరాచకాలను తట్టుకోలేక యువతీ, యువకులను ఏకం చేసి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. వెట్టి చాకిరి దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టుకొని విసునూరు దొరల ఆగడాలను అరికట్టడంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మండల కురుమ సంఘం అధ్యక్షులు సోమ ముత్యాలు, విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు సోమ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మండల గూదే శ్రీశైలం, గౌరవ అధ్యక్షులు సోమ గోపాల్, జాన సత్యనారాయణ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, అందే యాదగిరి, వడ్డే శ్రీశైలం, వడ్డే అశోక్, మంగ అశోక్, లోకదాసు ఉప్పలయ్య,కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, సోమశివ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల కృష్ణ కుటుంబానికి పింగల్ రెడ్డి పరామర్శ

*బీబీనగర్, జులై 4 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ ముదిరాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పింగలన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోయిన్,పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, బంటు నరసింహా ముదిరాజ్, నిమ్మల శ్రీనివాస్ ముదిరాజ్, పిట్టల మల్లేష్ ముదిరాజ్, గంగాదేవి కృష్ణ ముదిరాజ్, గుండె గళ్ళ రాజయ్య ముదిరాజ్, కుశంగల గణేష్ ముదిరాజ్, కుక్కదూవు సురేష్ ముదిరాజ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

**గట్టుప్పల్,4జులై,ప్రభాతవార్త:**

వీర తెలంగాణ యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు.కేంద్రప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రామీణ బందులో ప్రజలు



పెద్దఎత్తున పాల్గొనాలని సూచించారు.భాజపా ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.కేంద్రంలో ఉన్న తెలంగాణ మంత్రులు రాష్ట్రానికి హక్కులకోసం పోరాడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని డిమాండ్‌చేశారు.రెవెన్యూ సదస్సుల్లో దాఖలైన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.నేటి యువత ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న,కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,ఖమ్మం రాములు,బుచ్చిరెడ్డి, జంగయ్య,చంద్రయ్య,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభలను జయప్రదం చేయాలి

**గట్టుప్పల్,4జులై,ప్రభాతవార్త:**

ఈ నెల 20న చండూరులో జరిగే మునుగోడు నియోజకవర్గ మండల మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు.శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘంఅని,గీత కార్మికుల సమస్యలపట్ల నిరంతరం పోరాడే సంఘమేనని అన్నారు.కల్లులో అనేక పోషక విలువలు



ఉన్నాయని,క్యాన్సర్‌లాంటి రోగాలు రావని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సేఫ్టీ మోకులు ఇంకా ఇవ్వలేదని తెలిపారు.కార్మికులకు ప్రస్తుతంఇస్తున్న పెన్షన్‌కు ఎలాంటి షరతులు లేకుండా 50సంవత్సరాలు దాటిన ప్రతి గీతకార్మికునికి చేయూతపథకంద్వారా 5వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.తాటి,నీరా ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటుచేసి గీత కార్మికులకు, యువతకు ఉపాధి కల్పించాలని,కల్లుగీత ఫెడరేషన్ ఏర్పాటు చేసి 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని,పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కర్నాటి సుధాకర్,పెదగాని నరసింహ,వెంకటేష్‌గౌడ్,వెంకటేష్,రాజు,ఖమ్మం రాములు,బుచ్చిరెడ్డి,జంగయ్య,రాములు,శంకరయ్య,బుచ్చయ్య,యాదిరెడ్డి,చంద్రయ్య,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం రోశయ్య జయంతి వేడుకలు



**మర్రిగూడ,4జులై,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి కార్యాక్రమాన్ని శుక్రవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో జిసి.మున్నయ్య,యండి యాకూబ్ అలీ,పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్ బి.పార్వతి,జూనియర్ అసిస్టెంట్‌లు శ్రీదేవి,లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,కార్యాలయ సబార్డినేట్స్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వీ నేతల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

**గట్టుప్పల్,4జులై,ప్రభాతవార్త:**



ఏఐసిసి మల్లిఖార్జున్‌ఖర్గే పర్యటన నేపథ్యంలో తెలంగాణలో బిఆర్ఎస్వీ నేతలపై పోలీసుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని బిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ నాయకుడు ఖమ్మంరాజశేఖర్ అన్నారు.ప్రజా స్వామ్యాన్ని ఖూనీచేసే చర్య అని,విద్యార్థి, నిరుద్యోగ నేతలను అణచివేయాలని చూడటమేమిటని ప్రశ్నించారు.ఇలాంటి అణచివేత చర్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.రాష్ట్రప్రభుత్వ హామీలు వాయిదాల పాలయ్యాయని విమర్శించారు. అరెస్టు అయినవారిలో బిఆర్ఎస్వీ గ్రామ కార్యదర్శి చిలువేరు అయోధ్య రుద్ర,దుబ్బాక కుమార్,చెరుపల్లి రమేష్,తదితరులు ఉన్నారు.

## భూ సేకరణలో లబ్దిదారులకు ఇంటి స్థలం



**మర్రిగూడ,4జులై,ప్రభాతవార్త:**

మునుగోడుఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలమేరకు ఇందుర్తి(మేటి చందాపురం)గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి,ఇంటి స్థలంలేని లబ్దిదారులకు సర్వేనెంబర్ 3లోగల భూసేకరణ భూమిలో మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఇంటిస్థలాన్ని కేటాయించారు.అనంతరం ఇంటినిర్మాణానికి ముగ్గుపోసి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ వెంట ఆర్ఐ పాండురంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిలి రవి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి

**మర్రిగూడ,4జులై,ప్రభాతవార్త:**




మర్రిగూడ సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్,సీనియర్ నాయకులు ఈదుల భిక్షంరెడ్డి, జక్కల అంజయ్య, ఎరుకులయాదయ్య,ఎండి నజీర్,మాధగోని నరసింహ,రవి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సారాయి తయారీ కేంద్రంపై మర్రిగూడ పోలీసుల దాడులు

**మర్రిగూడ,4జులై,ప్రభాతవార్త:**

అక్రమ సారాయి తయారీ స్థావరంపై శుక్రవారం దాడులు నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం కృష్ణారెడ్డి తెలిపారు.మర్రిగూడ మండలం వెంకిపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వేంకెపల్లితండా సమీపంలో నాటు సారాయి తయారు చేసి అమ్ముతున్నారన్న సమగ్ర సమాచారం మేరకు మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి జటావత్ దశరథ పొలంవద్ద దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ దాడుల్లో 3లీటర్ల నాటు సారా,10కిలోల పటిక స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ దాడుల్లో ఏఎస్ఐ శంకర్‌రెడ్డి,రైటర్ వహీద్,అనిల్,సందీప్,తదితరులు ఉన్నారు.




## స్వచ్ఛ సర్వేక్షన్



**చండూరు రూరల్,4జులై,ప్రభాతవార్త:**

మండలంలోగల గ్రామపంచాయతీలో స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ సర్వే2025లో భాగంగా అధికారులు శుక్రవారం గ్రామంలోని వివిద ఇన్సిట్యూషన్,ఇంకుడు గుంతలు,స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లు,వాటిని వాడే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిదంగా చెత్త సేకరణ,చెత్తను వేరుచేసేవిధానం, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలకులు అశోక్‌రెడ్డి, స్వచ్ఛభారత్ మిషన్ నల్లగొండ కోఆర్డినేటర్ మొయినొద్దిన్,ఎంపిడివో బి.యాదగిరి,ఎంపివో మాధవరెడ్డి,గ్రామ ప్రత్యేక అధికారి వి.నర్సింహ,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళాకారులకు పింఛన్లు మంజూరు చేయాలి

**చండూరు,4జులై,ప్రభాతవార్త:**



గ్రామీణ కళాకారులకు ఇచ్చే ఆసరా పింఛన్లు పంపిణీ చేయక 5 నెలలు అవుతోందని చండూరు మండల గ్రామీణ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏలే సత్తయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల నెలా ఆసరా పింఛన్లు మాదిరిఆ గ్రామీణ కళాకారులకు కూడా ప్రతినెల ఇచ్చేవిదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నెలలు గడుస్తున్నప్పటికీ పింఛన్లు పంపిణీ చేయకపోవడంవల్ల వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.ఆయన వెంట ప్రధాన కార్యదర్శి బావాండ్ల కొండయ్య,ఉపాధ్యక్షులు రఘువీరచారి,రాపోలు రమేష్ ఉన్నారు.

## ముత్యాలమ్మ గుడికి విరాళం



**మర్రిగూడ,4జులై,ప్రభాతవార్త:**

మండలంలోని తుమ్మడపల్లి ముత్యాలమ్మగుడి మరమ్మత్తులో మునుగోడు నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు పల్లాల సంతోష్‌యాదవ్ శుక్రవారం 25వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా మాలమహానాడు సంఘం సభ్యులు మాట్లాడుతూ దైవ కార్యాలకు ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ నేనున్నానంటూ మర్రిగూడ మండలంలో ఎవరు వచ్చినా కాదనకుండా సహాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు.అనంతరం గ్రామానికి చెందిన మాలమహానాడు సంఘం నాయకులందరూ సంతోష్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# జెండా ఊపి కాన్వాయ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జులై 4, ప్రభాతవార్త



హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం నందు జరుగుతున్న గ్రామ శాఖ అధ్యక్షులు పిసిసి మెంబర్లు కార్యవర్గ సమావేశానికి చిట్యాల నుండి బయలుదేరిన భారీ కాన్వయను ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, నాయకులు ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, బెల్లి సత్తయ్య, జిట్టా రవి, చెరుకుపల్లి శ్రీశైలం, కోనేటి కృష్ణ, ఇబ్రహీం, బొబ్బల రామ్ రెడ్డి, కొనసం అశోక్, కళ్లెం నరసింహ, సిలువేరు శేఖర్ తదితరులు ఉన్నారు.

# లో ఓల్టేజి సమస్యను పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

చిట్యాల, జులై 4, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని పదో వార్డులో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ ను బిగించాలని కోరుతూ విద్యుత్ వినియోగ దారుల సేవా కేంద్రం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. లో వోల్టేజితో గృహప కరణాలు టీవీలు, ఫ్యాన్లు కాలిపోతున్నాయని, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని గతంలో ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా 100 కే వి ఏ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారని, నెలలు గడిచిన పనులు కాలేదని బిజెపి కిసాన్ మోర్చా మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కన్వెన్బోయిన మహాలింగం యాదవ్, గంజి గోవర్ధన్, జయరపు రామకృష్ణ, కంచర్ల శంకర్ రెడ్డి, సుంచు శ్రీను, పాలకూరి వెంకటేశం, ఎస్ కె లతీఫ్, గాదె శ్రీహరి, కట్ట ఆంజనేయులు తదితరులు ఉన్నారు. సందర్భంగా ఏఈ రవీందర్ రెడ్డి తో మాట్లాడగా కాలనీకి మంజూరైన ట్రాన్స్ఫార్మర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

చిట్యాల, జులై 4, ప్రభాతవార్త



దొడ్డి కొమురయ్య మరణం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిపిన మహత్తర పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ఆరూరి శ్రీను, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, బొద్దు బాబూరావు, గాదె ఎల్లేష్, గుడిసె లక్ష్మీనారాయణ, రుద్రారపు పార్వతమ్మ, కడగంచి అందాలు, దేశబోయిన లింగస్వామి, వీరమళ్ల చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్ట్ లను ఖండించిన మాజీ ఏం ఎల్ సి సీతారాములు

చిట్యాల, జులై 4, ప్రభాతవార్త

ప్రజా పాలన అని గొప్పలు చెప్పే ప్రభుత్వం యువజన, విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ యం యల్ సి చెరుపల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్రంగా ఖండించారు. నల్లగొండ జిల్లా తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ సంఘాల నాయకులను పోలీసులు తెల్లవారుజామున ఇండ్ల వద్దనుండి బలవంతంగా స్టేషన్ కి తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. చిట్యాల మండలంలోని డీవైయఫ్ఐ, యస్ యఫ్ ఐ నాయకులు జిట్ట రమేష్, పంది నరేష్, వడ్డగాని మహేష్, బూరుగు గోపి, అవిశెట్టి కిరణ్ లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు

# ఊట్కూరు ఏడుకొండలు జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన నల్లగాటి ప్రసన్న రాజ్



**కట్టంగూర్, జూలై 4, ప్రభాతవార్త,** తెలంగాణ ఉద్యమకారుడు, కట్టంగూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొం డల్ జన్మదిన వేడుకలు కట్టంగూరులో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న రాజు మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమకారుడు ఊట్కూరు ఏడుకొండలు అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రసన్నరాజ్ ఏడుకొండలుతో కేక్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, ఆగమయ్య, వెంకన్న, పాదూరి శశిపాల్ రెడ్డి, ఊట్కూరి సుధాకర్, చంటి రేఖల రాజు, చెరుకు వెంకటాద్రి, చెవుగోని శంకర్, . ఒంటెపాక సుందర్, చింతమల్ల శ్రీనివాస్, మాతంగి యాదయ్య, తండు సోమయ్య, శంకరయ్య మేడి నాగార్జున్, శివ, కొప్పు రాములు గౌడ్, చిట్యాల నాగేష్, మేడి మహేష్, ఈదయ్య, సైదులు, . మహేష్, అన్నేపర్తి శ్రీరాములు, కత్తుల నరసింహ, గద్దపాటి యాదగిరి, పిన్నపురెడ్డి జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు పనులను తక్షణమే పూర్తి చేయాలి

సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు గౌడ్



**చిట్యాల రూరల్, జూలై 04, ప్రభాతవార్త:** చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామ పరిధిలోని కాళేశ్వరం ప్రాజెక్టు కాలువపై వేసిన కల్వర్టును పూర్తిస్థాయిలో నిర్మించకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఐ నాయకులతో కలిసి ఆయన కల్వర్టు ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. గత ఏడాది కాల్వ విస్తరణలో భాగంగా వేసిన కల్వర్టు వద్ద మట్టి పనులు పూర్తిచేయకుండా వదిలేయడంతో అటుగా వెళ్లే వాహనదారులు, రైతులు అదుపుతప్పి పడిపోతున్నారని, పలువురికి చేతులు, కాళ్లు విరగడంతో పాటు తీవ్ర గాయాలపాలైన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, కల్వర్టు పెండింగ్ పనులను పూర్తి చేయాలని, ప్రజల ప్రాణాలకు ముప్పు రాకుండా చూడాలని కోరారు. ఈ సమస్యను ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ మైథిలి దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు సీమ అంజయ్య, కేతారాజు అంజయ్య, పానుగుళ్ల శివకుమార్, గ్రామస్తులు బల్లూరి సైదులు, బాతరాజు రమేష్, నూకల నర్సింహ, కిషన్ ఉన్నారు.




# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

సూపర్వైజర్ కళావతి....!!



**ప్రభాతవార్త కేతేపల్లి జులై 4** ఈరోజు కేతేపల్లి ఐదవ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభియాసం కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ కళావతి, మాట్లా డుతూ మూడు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ సెంటర్స్ కు రావాలి. అంగన్వాడీ లో నర్సరీ యూకేజీ బుక్స్ అన్ని మా కేంద్రమంలో ఉన్నవి. శారీరకంగా, మానసికంగా పిల్లలు చాలా ఉత్సాహంగా వుంటారు,మేధో అభివృద్ధి జరుగుతుంది. టీచర్ లక్ష్మి అంగవాడి ఆయా పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు

డిండి,జులై 4, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీవో ఎస్పీ వెంకన్న, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, శివానందం, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్కు తరలిన కట్టంగూర్ కాంగ్రెస్ శ్రేణులు

కట్టంగూర్, జూలై 4, ప్రభాతవార్త,

హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో నేడు జరగనున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కట్టంగూర్ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని పార్టీ నిర్మాణంపై నిర్దేశం చేస్తారనే ఈ సమావేశానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, అయితగోని నారాయణ, పులిగిల్ల అంజయ్య, బెజవాడ సైదులు, గద్దపాటి దానయ్య, చింత వెంకట్ నర్సు, మరి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, పిన్నపురెడ్డి మధు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు.



# ఖరీఫ్ సీజన్లో కొనుగోలుకు సామాగ్రి కోసం ముందు నుండే సిద్ధం కావాలి

*నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 4 :*

రానున్న ఖరీఫ్ సీజన్ లో దాన్యం కొనుగోలుకు కావలసిన సామగ్రి కై ముందు నుండే సిద్ధం కావాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శుక్రవారం అయన తన చాంబర్లో ఖరీఫ్ 2025 సీజన్ కు ఆయా వ్యవసాయ మార్కెట్ యార్డులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండగా, ఇటీవల జిల్లా యంత్రాంగం రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులకు మొబైల్ గ్రైన్ డ్రయ్యర్లు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అలాంటి మొబైల్ గ్రైన్ డ్రయ్యర్లను అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. రబీలో 2000 మెట్రిక్ టన్నులకు మించి ధాన్యం వచ్చిన 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేసే విషయం, తూకం,తేమ కొలిచే యంత్రాలకు మరమ్మతు చేయించి సిద్ధంగా



ఉంచుకోవడం ,అలాగే ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మరిన్ని టార్పాలిన్లను ఇచ్చే విషయం సమావేశంలో చర్చించారు. మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకురాలు ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## గిరిజన సంక్షేమ వసతి గృహాల పెండింగ్ మేస్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 05:*




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గిరిజన శాఖలో ఉన్న పెండింగ్ మేస్ బిల్లులు విడుదల చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందిఅనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులు చదువుకునే గిరిజన వసతి గృహాల మెస్ చార్జీలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 4 కోట్ల 59 లక్షల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు వసతి గృహాలను నడపడం కోసం విద్యార్థులకు మెనూ పూర్తిస్థాయిలో అమలు చేయడం కోసం వార్డెన్లు భార్య మెడలో పుస్తెలు తాకట్టు పెట్టి అప్పుల బాధతో తిప్పలు పడుతున్నారు ఒక పక్క వార్డెన్లు మరోపక్క గిరిజన విద్యార్థులు మేస్ చార్జీలు విడుదల గాక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల బిల్లులు విడుదల చేసి ఒక్క ఎస్టీ వసతి గృహల బిల్లులు విడుదల కాకపోవడం విడ్డూరమన్నారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ,అధికారులు స్పందించి గిరిజన శాఖలో పెండింగ్లో ఉన్నటువంటి మెస్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ సన్నీ రఘు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి

*చిట్యాల, జులై 4, ప్రభాతవార్త*

అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యల పరిష్కరించాలని తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం తెల్లవారుజామున డివైఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డగాని మహేష్, జిట్ట రమేష్ లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కొట్లాడితే అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీ ఊసే లేదని, నిరుద్యోగ భృతి 4000 రూపాయల మాటే లేదని, ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి యువతను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని, రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటించి ఉద్యోగాలు



భర్తీ చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ చేసి, మాటలు చెప్పి యువతను మోసం మండిపడ్డారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్, మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, బూరుగు గోపికృష్ణ గోల్లి సాయి కిరణ్ ఉన్నారు.

## అక్రమ అరెస్ట్లతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 ప్రభాతవార్త** ప్రజా ఉద్యమాలను ప్రభుత్వాలు అక్రమ అరెస్టలతో ఆపలేరని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు అన్నారు. శుక్రవారం డివైఎఫ్ఐ అండ్ నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీపై చేపట్టిన ఛలో సెక్రటేరియేట్ కార్యక్రమంకు వెళ్లకుండా పోలీసులు తెల్లవారుజామున పలువురు నాయకుల ను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస ప్రభుత్వం ఎన్నికల ము ందు ఇచ్చిన ఎన్నికల హామీ, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగభృతి ప్రారంభించ డంతోపాటు రాజీవ్ యువ వికాసం స్కీంను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. అన్ని ప్రభుత్వశాఖలలో ఖాళీలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గొబ్బి రాము,పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్,ఉపాధ్యక్షుడు రామాల అనిల్, నాయకు లు నకినబోయిన శంకర్,సాయి తదితరులు పాల్గొన్నారు.




## డివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలి..**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్..**

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 4:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని , నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని.నిరుద్యోగ యువత హక్కుల సాధనకై చలో సచివాలయం ముట్టడినీ పిలుపునిస్తే పోలీసులచే అక్రమ అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. శాంతియుతంగా జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాజకీయ జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో సచివాలయ కార్యాలయాన్ని ముట్టడిని పిలుపునిస్తే పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు పెట్టిన చలో సచివాలయం ముట్టడికి విజయ వంతం చేస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చ రించారు. జిల్లా వ్యాప్తంగా 50మంది డి వై ఎఫ్ ఐ నాయకులను అర్ధరాత్రి నుండి అక్రమ అరెస్టు లు చేసారన్నారు. అరెస్ట్ అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## భవిత కేంద్రంని సందర్శించిన అదనపు కలెక్టర్

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూలై 05:*



శుక్రవారం మండల కేంద్రంలో ని నూతనంగా ఏర్పాటు జరుగుతున్న భవిత కేంద్రంన్ని సందర్శించిన రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పనులు యాక్టివిటీ పెయింటింగ్, సిడబ్ల్యూ ఎస్ ఎన్ టాయిలెట్స్ నిర్మాణము, డ్రిల్లింగ్ పనులు మరియు విద్యార్థులకు కావలసిన సదుపాయాలు పరిశీలించి పాఠశాల ప్రారంభించుటకు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తహసీల్దార్ అనీల్ కుమార్ మండల విద్యాధికారి శ్రీనివాస్ స్పెషల్ టీచర్ స్వర్ణ రేఖ మరియు నాగ సిద్దార్థ కాంప్లెక్స్ సీఆర్పీలు ఉన్నారు.

## ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి

*నల్లగొండ, ప్రభాతవార్త, జులై 4 :*



బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రముఖ ఆర్థికవేత్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగ గవర్నర్గా పనిచేసిన కీర్తిశేషులు కొనిజేటి జయంతి కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొని యాడారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టానికి 18 సార్లు జనరంజకమైన బడ్జెట్ పెట్టారని ముఖ్యమంత్రిగా గవర్నర్గా ఆయన ప్రజలకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రోశయ్య ఆర్యవైశ్య జాతిలో పుట్టడం ఆర్యవైశ్యులకు గర్వ కారణమన్నారు .ఆయన విగ్రహాన్ని నల్లగొండలో ఏర్పాటు చేయడానికి ఆర్యవైశ్యులంతా కృషి చేయాలని. అలాగే జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్యవైశ్య సంఘం భవనాన్ని విస్తరించి ఆధునికరించడానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కమిటీని కోఆర్డినేషన్ కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు .భవన నిర్మాణ కమిటీ చైర్మన్గా ఊరే లక్ష్మణ్ కోఆర్డినేషన్ మెంబర్గా తేలుకుంట్ల జానయ్యను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం బలోపేతం చేయడానికి సభ్యత్వ శాఖలను ముమ్మరంగా చేస్తున్నామన్నారు .అన్ని మండలాలలో మండల కమిటీలు వేస్తున్నామని తెలిపారు. రోశయ్యను ఆదర్శంగా తీసుకొని ఆర్యవైశ్య యువత రాజకీయాలలో రాణించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీశెట్టి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు వీరెల్లీ కృష్ణయ్య., ఆర్యవైశ్య నాయకులు కోటగిరి దైవాదీనం, జిల్లా అదనపు కార్యదర్శి నాళ్ల వెంకన్న, బండారు వెంకటేశ్వర్లు, సోమచంద్రశేఖర్, నల్లగొండ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు యామా మురళి, తల్లం గిరి, నల్లగొండ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# సిబ్బందిని ఏర్పాటు చేయాలని వినతి

నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో పనుల జాప్యం జరుగుతుందని తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని శుక్రవారం తహసిల్దార్ సురగి సైదులుకు బిజెపి వినతి పత్రాన్ని అందజేసింది. కార్యాలయంలో ప్రజలకు సేవ చేయుటలో తగినంత సిబ్బంది లేకపోవటంతో మామూలుగానే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు పునఃప్రారంభమయినందున ఆదాయము కులము రెసిడెన్షియల్ తదితర సర్టిఫికెట్లు అత్యవసరం



ఉంటుంది. ఇలాంటి పరిస్థితులలో కంప్యూటర్ ఆపరేటర్ ఒక్కరే ఉండటం వల్ల అతని పైన కూడా బాగా పని ఒత్తిడి ఉండడంతో సర్టిఫికేటుల అప్రూవ్ పనులు పెండింగ్ లో ఉంటున్నాయని దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఒక్కరే ఆర్.ఐ ఉన్నందువల్ల రేషన్ కార్డుల మంజూరులో ఆలస్యం అవుతుందని, భూభారతి ఆపరేటర్లు ఒకరిద్దరే ఉండి అన్ని పనులు వాళ్ళే చేస్తుండటం వల్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన మహిళలు వృద్ధులు, రైతులు రాత్రి 8, 9 గంటల వరకు కూడా కార్యాలయంలోనే ఉండాల్సి వస్తుందని, డి.ఆర్ బుక్ వద్ద అనేక దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్ , రాష్ట్ర నాయకులు తాళ్లూరి రమేష్ జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, మండల బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్, కటికోల వినయ్, ఆఫీస్ ఇన్ చార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు

# రాజపేట గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించిన జెడ్పీ సీఈవో

**పిల్లలతో కలిసి భోజనం చేసిన అధికార బృందం...**

**. డైనింగ్ హాల్ ను చూసి భయమేసిందన్న అధికారి.**

**... ఉత్తమ ఫలితాలు సాధించడంతో ప్రిన్సిపల్ కు సత్కారం**

రాజాపేట, జూలై 4 ప్రభాతవార్త

రాజపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను శుక్రవారం జెడ్పి సీఈవో శోభారాణి ఆకస్మికంగా సందర్శించారు. సుమారు రెండు గంటల పాటు పాఠశాలను కళాశాలను





పరిశీలించి ఆవరణలో మొక్కలు నాటారు. మొదటగా డైనింగ్ హాల్ను సందర్శించారు. స్టోర్ రూమ్ లోని వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటలు వండారా లేదా అని పరిశీలించి వంటలను పరిశీలించారు. పప్పు కూర లో పోపు సరిగా లేకపోవడం కరివేపాకు వేయకపోవడం పట్ల ఆమె ప్రశ్నించారు. విద్యార్థులను స్వయంగా మాట్లాడి వంటలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఇంటర్ కాలేజీ తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పలు తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు. కంప్యూటర్ ట్రైనింగ్ గదిలో విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలను వేసి సమాధానాలు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. తర్వాత స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి పలు సూచనలు ఇచ్చారు వారంలో ఒకరోజు తప్పకుండా వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతలో



జాగ్రత్తలు తీసుకోవాలని క్లీనర్ గ్రీన్ నిర్వహించాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల స్టాఫ్ ను అభినందించి ప్రిన్సిపాల్ సుధాకర్ ను జెడ్పి సీఈవో శోభారాణి శాలువాతో సత్కరించారు. డైనింగ్ హాల్ ను చూసి భయమేసిందని ఫ్లోరింగ్ ఏర్పాటు చేసి సున్నం వేయాలన్నారు. లైబ్రరీలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు చదువుకునేందుకు కొన్ని అవసరమైన పుస్తకాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు జెడ్పి సీఈఓ ను కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీడీవో నాగవేణి తన కూతుర్ల తరపున డైనింగ్ హాల్ కు సున్నం వేయాన్నట్లు హామీ ఇవ్వడంతో




ప్రిన్సిపల్, సీఈవోలు కలిసి ఎంపీడీవోను శాలువాతో సత్కరించారు. గురుకుల పాఠశాల కళాశాలకు వచ్చిన సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్, జెడ్పి సీఈఓ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. విలువైన సమయం కేటాయించి పలు ముఖ్యమైన సలహాలు సూచనలు ఇచ్చినందుకు తప్పకుండా పాటిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో సామూహికంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ప్రిన్సిపల్ సుధాకర్ వైస్ ప్రిన్సిపాల్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హై స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తుర్కపల్లి, జూలై 4 ప్రభాత వార్త

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అనుదీప్ సొసైటీ ఏఎస్ రావు నగర్ వారి ఆధ్వర్యంలో బల్ల ఉపేందర్ రావు రిటైర్డ్ టీచర్ చొరవతో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అనుదీప్ సొసైటీ తరఫున పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్సిల్లు అందివ్వడం సంతోషకరమైన విషయం అని అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మంచిగా చదువుకునే విద్యార్థులకు ఇలాంటి సొసైటీలు దాతలు అండగా ఉండడం అభినందనీయమని అన్నారు.



చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే అనేక సొసైటీలు పనిచేస్తున్నాయని అనుదీప్ సొసైటీ మన పాఠశాలతో అసోసియేట్ కావడం ముదావహం అన్నారు. అనుదీప్ సొసైటీ ప్రతినిధి నూలు రామచంద్రరావు మాట్లాడుతూ అనుదీప్ సొసైటీ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చక్కటి కార్యక్రమాన్ని చేపట్టిందని వీటిని సరియైన విధంగా వినియోగించుకోవాలని, మార్కుల కోసం కాకుండా కాన్సెప్ట్ అర్థం చేసుకుంటూ నిజ జీవితానికి ఆయా అంశాలను జోడిస్తూ మంచి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులుగా ఎదగాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో తరగతిలో మంచి మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేసా శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, ముసుకుల సుజాత, శ్రీరాంభట్ల మాధురి, బాశెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజి, అదరాసుపల్లి వెంకటలక్ష్మి ్ర, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# 14 లోపు కొత్త రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకోండి

తుర్కపల్లి, జూలై 4 ప్రభాతవార్త

జులై 14 లోపు కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని, కొత్తగా పెళ్లయిన వారు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డులో ఆడిట్ చేయుటకు ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు గడువు ఇచ్చినందున త్వరితగతిన అప్లై చేసుకొని కొత్త రేషన్ కార్డులను తీసుకోవాలని కోరారు.

# సమరవేరి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నేరేడుచర్ల జూలై 4



హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే సామాజిక న్యాయ సమరభేరి సభకు శుక్రవారం నేరడుచర్ల పట్టణము మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారుఈ కార్యక్రమంలో నేరేడుచర్లమండల. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరిప్రకాష్ చిల్లేపల్లి చైర్మన్ రమణారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి సైదిరెడ్డి మచ్చ శీను మత్స్య సహకార సంఘం చైర్మన్ పెర బోయినవీరయ్య మాజీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య మాజీ సర్పంచులు ఆకారం వెంకటేశ్వర్లు కోడిద మనోజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ పాండు నాయక్ కొణతం రామ్ రెడ్డి గజ్జల కోటేశ్వరరావు గుంటూరు శ్రీను మోదాల వెంకట సైదులు పేర్వాల రంగారెడ్డి మేకల వెంకట్ రెడ్డి గోపి మదుకార్ రెడ్డి సారెడ్డి బాల్ రెడ్డి గంట సైదులు వీరబాబుపగిడి నవీన్ తురకసైదులు కొండల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోస్టల్ దినోత్సవం

నేరేడుచర్ల జులై 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ పోస్టల్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పోస్టు మాస్టర్ ఆంజనేయులు, డాక్ సేవక్ అశ్విని, శివ ,మనీష, ల ను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రేడ్ సైదిరెడ్డి. కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులుకందిబండశ్రీనివాసరావు, వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం లో ఘనంగా గోపూజ



హుజూర్ నగర్ రూరల్, జూలై 04 , ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీ ్మనృసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రములో గోపూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తం గా అర్చకులు నిర్వహించారు. పూజ కార్యక్రమంలోములుగు భాస్కర్ వీణా , గింజల నరేందర్ రెడ్డి వాసంతి , జూలకంటి ఉపేందర్ మమతా ,శ్రీ కోగంటి రంగ రామానుజన్ నీరజావల్లి, వేధుల రమేష్ సరస్వతి , దుల్లూరు భాస్కరరావు, అరుణ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష ్మణరావు, జూలకంటి ఉపేందర్, సురభి సైదులు, సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, వీరస్వామి, సతీష్, అనసూర్యమ్మ, శాంతమ్మ, అరుణ, కావేరి, పాల్గొన్నారు,

# కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలి

రాజాపేట జూలై 4ప్రభాత వార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కొమర య్య 79 వ వర్ధంతి బేగంపేట గ్రామంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిజ్జా నవాబు వెట్టిచాకిరికి విస్నూరు దేశ్ ముఖ్ ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన విరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, నేడు అధికారంలోని పాలక ప్రభుత్వాలు పన్నుల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని దానికి వ్యతిరేకంగా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో గోరేటి రాములు, ఎం డి ఇమ్రాన్, చిగుర్ల లింగం, బహుపేట వెంకటయ్య, మూల హరినాథ్, ఎర్రోళ్ల దశరథ, బైర శీను, స్రవంతి, లావణ్య, నిఖిత, జ్యోతి, శిరీష, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

త్రిపురారం.ప్రభాతవార్త

: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి (ఆర్ఓఆర్) 2025 చట్టం పకడ్బందీ అమలులో భాగంగా నిర్వహించిన రెవె న్యూ సదస్సులలో పలు రకాల భూ సమస్యల పై అందిన వివిధ రకాల దరఖాస్తులను క్రోడీకరించి, కేటగిరి వారిగా వాటిని ఫైలింగ్ చేసి ప్రభుత్వ మార్గ దర్శకాలమేరకు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవె న్యూ) జె. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భూభారతి దరఖాస్తులను పరిశీలించి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. గత నెల 3 నుండి 16 వరకు మండలంలోని 16 రెవెన్యూ గ్రామాలలో అందిన 1359 దరఖాస్తులను పరిశీలించి వారికి సకాలంలోనోటీసులు జారీ చేయాలన్నారు. వచ్చే నెల 15 నాటికి ఫైలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, అదేవిధంగా వినియోగదారులు నూతనరేషన్ కార్డుల జారి కుటుంబ సభ్యుల అదనపు నమోదు తదితర



పలు సమస్యలపై అందిన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించేలా చర్యలు చేపట్టాల న్నారు. ప్రభుత్వం ఈనెల 14 నుండి రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభిస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహ శీ ల్దార్ గాజుల ప్రమీల, నాయబ్ తహ శీ ల్దార్ శ్రీదేవి, ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన తదితరులున్నారు

# లక్కీడ్రా నిర్వాహకుల అరెస్ట్

మిర్యాలగూడప్రభాతవార్త

: పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్ కే ఎంటర్ప్రైస్సెస్ పేరుతో మల్టీ లెవల్ సంస్థను స్థాపించి సుమారు రెండు కోట్లు కొల్లగొట్టిన ముగ్గురు నిందితులను శుక్రవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లక్కీ డ్రా పేరుతో కోట్లు కొల్లగొట్టిన తీరును మిర్యాలగూడ వన్ టౌన్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియా కి వెల్లడించారు. అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వర రావు, దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన బచ్చలకూరి శ్రీను లు ముగ్గురు కలిసి ఆర్ కే ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఓ మల్టీ లెవల్ మార్కెటింగ్ సంస్థ ను స్థాపించారు. నెలకు వెయ్యి చొప్పున 15నెలలు చెల్లిస్తే అంత విలువైన వస్తువు తో పాటు లక్కీ డ్రా పేరుతో మిర్యాలగూడ పట్టణ పరిసరాల గ్రామాల ప్రజల నుంచి 2143 మంది నుంచి రూ. 1కోటి 85లక్షల79 వేళ నగదు వసూలు చేశారు. నిర్వాహకులు ఏజెంట్ లకు కమీషన్ ఆశ చూపి అమాయక ప్రజలను స్కెమ్ లో చేర్పిచారు. సేకరించి న సొమ్ములో సుమారు యాభై లక్షలు లక్కీ డ్రా గిఫ్ట్ ల రూపములో ఖర్చు చేసి మిగతా సొమ్ముతో ఇళ్ళు, ప్లాట్లు, ఖరీదైన ఇంటి సామాగ్రిని కొనుగోలు



చేసినట్లు పేర్కొన్నారు. పట్టుబడ్డ నిందితుల వద్ద నుంచి రూ. 6.55లక్షల నగదు, రెండు ప్లాట్లు, ఒక ఇంటి దస్తావేజు, ఫంక్షన్ హాల్ లీజ్ దస్తావేజు, ఫర్నిచర్, 2బైక్ లు, లాప్ టాప్ లు స్వాధీనం చేసుకొని కోర్టు లో డిపాజిట్ చేసినట్లు తెలిపారు. మల్టీ లెవల్ మార్కెటింగ్, లక్కీ డ్రా ల పేరిట ఏర్పాటు చేసే సంస్థలలో ప్రజలు సభ్యులుగా చెరీ మోస పోవద్దని సూచించారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర రాజు ఆధ్వర్యంలో కేసును చేధించిన సీఐ మోతీరామ్, ఎస్.ఐ. సైదిరెడ్డి, కానిస్టేబుల్లు శ్రీను, నర్సింహా, సైదులు, వీరబాబు, తమీజుద్దీన్, ప్రసాద్ లను ఎస్పీ అభినందించారు.

# సమయంలోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

మిర్యాలగూడ. జులై 4 ప్రభాతవార్త:



పట్టణంలోని అన్ని వార్డులలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ భాగస్వాములు కావడంతో పాటు, సమయపాలన పాటించి ప్రతి వార్డులో విధిగా స్వయం సహాయక సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి స్త్రీ నిధి నిరర్థక అప్పులను వెంటనే రికవరీ చేయడం లాంటి ప్రభుత్వ లక్ష్యాలను డిసెంబర్ లోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రిసోర్స్ పర్సన్స్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ లెజెండా కార్యక్రమాల మీద రిపీట్ చేయడంతోపాటు వందరోజుల కార్యక్రమంలో మహిళా సంఘాలను స్ట్రీట్ వెండర్స్, వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేసి, ఇంటింటికి తడి, పొడి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మహిళా సంఘాలు ప్రతి ఏడాది పూర్తిగా ఆడిట్ నిర్వహించి మహిళా శక్తి రుణాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాదుల పెంపే లక్ష ్యంగా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. ఏడాది 8 కోట్ల స్త్రీ నిధి రుణాలను అందించాలని, ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని, ముం దుస్తపు అనుమతి, సమాచారం లేకుండా సమావేశాలకుగైర్హా జర్ అయితేఉపేక్షి ంచేది లేదన్నారు. అనంతరం ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ఆర్.ఎం.బి శ్రీలేఖ, మున్సిపల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, స్త్రీ నిధి మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ మల్లేశ్వరి, అనుముల ఉమ, మెప్మా టి ఎం సి పి. బక్కయ్య, సీఈఓ వెంకటేశ్వర్లు ఆర్పీలు కళావతి, చంద్రకళ, సరిత, నాగమణి షాజహా తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త

# సంప్రదాయ బద్ధంగా మొహరం వేడుకలు

త్రిపురారం.ప్రభాతవార్త:



మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో మొహరం( పీర్ల పండుగ) వేడుకలు సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల,మతాలకు అతీతంగా గ్రామంలో పీ ర్ల ను సంప్రదాయపద్ధంగా, ఆకర్షణీ యంగా అలంకరించి గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. పీ ర్లను సందర్శించుకుని పలువురు మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలంటూ భక్తులు వేడుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామాల్లో గుం డాలని ఏర్పాటుచేసి వాటి చుట్టూ పీ ర్లను ఊరేగించారు. అనంతరం యువకులు, లయబద్ధంగా అలావ్ వుతొ క్కారు.

# ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు.

మిర్యాలగూడ. జులై 4 ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్ గా విశేష సేవలు అందించిన కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక వాసవి భవన్ లో మిర్యాలగూడ మున్సిపల్ తాజా మాజీచైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోశయ్య జయంతి వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వ క్తలు ఆర్థిక నిపుణుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశేష సేవలు అందించిన ఆయన ఆర్యవైశ్యులకు స్ఫూర్తిదాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు గుండా నాగరాజు, సంఘం జిల్లా కోశాధికారి జయిని రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి పాండురంగయ్య, ఆయిల్ శ్రీనివాస్. మాజీ ఏఎంసి డైరెక్టర్ గందె రాము తదితరులున్నారు.

# విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయం

మిర్యాలగూడ.జులై 4 ప్రభాతవార్త

విద్యార్థులలో నైతిక వికాసం తో పాటు విలువలతో కూడిన విద్యను అందించే ఏకైక పాఠశాల సరస్వతి శిశు మందిరాలు అని సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ చెరుపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ కు మూడు కంప్యూటర్లను ఆయన అందించి మాట్లాడారు. సరస్వతి శిశు మందిరాలు దేశభక్తిని సంఘ సేవతో పాటు ఉత్తమ విద్యను అందించే దేవాలయాలుగా భావిస్తారు అన్నారు. ఇతర పాఠశాలలు స్వలాభం కోసం పనిచేస్తే శిశు మందిరాలు సమాజ సేవ కోసం పనిచేస్తాయన్నారు. గట్టుప్పల్ తో పాటు మిర్యాలగూడలో ఉన్న సరస్వతి శిశుమందిర్ పాఠశాలలకు తన వంతుగా చేయూతని అందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు డిజిటలైజేషన్ ద్వారా నేడు ఆధునిక విద్యకు అలవాటు పడాలని, అందుకోసం ఉపాధ్యాయులు సైతం కష్టపడి వినూత్నమైన విద్యకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశుమందిర్ సమితి అధ్యక్షులు ఏచూరి మురహరి, పాఠశాల కమిటీ అధ్యక్షుడు గౌరు దయాకర్. సభ్యులు రేపాల లక్ష్మీ ్మకాంతం, కంచర్ల అనంతరెడ్డి, కనపర్తి సత్య ప్రసాద్, యామిని వెంకటేశ్వర్లు, గూడూరు శ్రీనివాస్ రావు. ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్, ఉపాధ్యాయులు రాములు, నాగమణి, స్వాతి, మానస భవాని శ్రావణి, రేణుక, లావణ్య, జయ శ్రీ, రాజు, నాగలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.



# పొడి దుక్కిలో విత్తితే పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

*నేరేడుచర్ల జులై 4 ప్రభాతవార్త*

పొడి దుక్కిలో వరి విత్తనాలు విత్తే పద్ధతిపై ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని గడ్డిపల్లికే.వి.కే శాస్త్రవేత్త ఎ.కిరణ్ సూచించారు,శుక్రవారం నేరేడుచర్ల మండల పరిధిలోని పత్తేపురం గ్రామంలో రామనేని సోమయ్య వ్యవసాయ క్షేత్రంలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్, హైదరాబాద్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు చేసే రైతులకు పొడి దుక్కిలో వరి విత్తనాలు ఎద పెట్టే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారురు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిసాగులో ఇప్పుడు బురద పొలాలు, నారుమడులు, నాట్లు లేవునేరుగా విత్తనాలు



ఎదపెట్టే పద్ధతి వచ్చేసింది. ఈ విధానం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని, గత మూడు సంవత్సరాలుగా వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడ్ పద్ధతి వంటివి అమలు అవుతున్నాయి. సరికొత్తగా ఈ ఆధునిక పద్ధతినిఅవలంబించడంతో రైతులకు ఖర్చు తగ్గడంతోపాటు మంచి దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో మిషన్ ద్వారా నేరుగా విత్తనాలు నాటే విధానంతో రైతులకు ఎకరాకు రూ. 6 నుండి 8 వేలు ఆదా అవుతున్నదని తెలిపారు, కూలీల సమస్యలు కూడా తీరిపోతున్నాయని. పొడి దుక్కిలో పెసర, కంది, వేరుశనగ ఎలా ఎద పెడతారో అలానే వరి విత్తనాలు కూడా ఎద పెట్టవచ్చు అన్నారు, సీడ్ కం ఫెర్టిలైజర్ మిషన్‌తో సాగు చేస్తూ రైతులు మంచి దిగబడి సాధించవచ్చు అని తెలిపారు.అదేవిధంగా చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు.వరి నేరుగా విత్తే విధానం ద్వారా ద్వారా దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. వి. కే శాస్త్రవేత్త డి.ఆదర్శ్ రైతులు సోమయ్య, జానయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా పై అవగాహన

*నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 33 వ రోజు శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని 9 వ వార్డులోని సగరాలోళ్ల బజారులో డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీయించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు. 9వ వార్డు సగరాలోళ్ల బజారు యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు,పట్టణ పరిధిలోని



పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి సమస్యల గురించి తెలీసు ఉన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘంసభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి





*నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త*

భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం అమరుడైన దొడ్డి కొమరయ్య వర్ధంతిని నేరేడుచర్లలో శుక్రవారం బీసీ హక్కుల సాధన సమితి, సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఆయా కార్యక్రమాలలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు . ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికే భరత్ వింజమూరు వెంకన్న దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమళ్ళనవీన్ వింజమూరు వెంకన్న ఎర్ర మాద శేఖర్ మచ్చా సందీప్ ఎస్.కె సాహెబ్ నిగిడాలశేఖర్ బొమ్మఉపేందర్, సిపిఎంఎల్ మాస్ లైన్ హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య. టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ నియోజకవర్గ నాయకులు సందేసత్తమ్మ టియుసిఏ ఆటో యూనియన్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు బైరం ఆనంద్, దేవయ్య, వెంకటేశ్వర్లు, మాలాంబి కృష్ణమ్మ, మరియమ్మ దుర్గమ్మ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్

*నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార*

ఈనెల 9న నిర్వహించే కార్మిక సమ్మె నోటీసును శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలోమండల వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీస్ ను అందజేశారు, నీల రామ్మూర్తి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని కనీస వేతనం 10000 ఇవ్వాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్నం భోజన కార్మికులకు ప్రభుత్వమే సరుకులు ఇప్పించాలని గ్యాస్ పొయ్యిలు ఇవ్వాలని ఆరోగ్య భీమా ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మొగిలిచర్ల రుద్రమ్మ చందమల్ల మంగమ్మ కృష్ణవేణి సమ్మక్క పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

*హుజూర్ నగర్ టౌన్, జూలై 4 ప్రభాతవార్త*

:భూమికోసం, భుక్తి కోసం తెలంగాణ దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు డు పల్లె వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఎం పట్టణ, మండల కమిటీ ల ఆధ్వర్యం లో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా దివంగత తెలంగాణ సాయుధ పోరాటయోధు డు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నా యకులతో కలిసి పూలమాలలు వేసి నివాళుర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన బహుజన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడై 79 ఏళ్లు పూర్తవుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తి నేటికీ రగులుతూనే ఉందన్నారు. 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో భూమిలేని నిరు పేదలకు 30 లక్షల ఎకరాల భూమిని పంచి తెలంగాణ పల్లెలలో దొరలతో పాటు నిజాం రజా కార్ల ను తరిమిన చరిత్ర కమ్యూనిస్టు లదని అన్నారు. బిజెపి నాయకులు తెలంగాణ సాయుధ పోరాటం ము స్లిం రాజు కు హిందూ ప్రజలకు మధ్య గొడవగా చిత్రీకరిస్తున్నారని ఇది పూర్తి గా అవాస్తవమన్నారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో పేదలకు కార్మి కు లకు ఒరిగిందేమీ లేదని విమర్శిం చారు. కార్మికులు పోరాడి ప్రాణత్యా గాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయకుండా కార్పొరేట్ సంస్థ లకు మేలు చేసే విధానాలు అమలవు తున్నాయని అన్నారు. జులై 9న జరిగే దేశ వ్యాప్త ఐక్య కార్మిక సంఘాల సా ర్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాల ని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, శీలం శ్రీను,తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, పాశం వెంకట నారా యణ, పాశం వీరబాబు, పంగ వెంకటి ఇంటి తిరపయ్య, రామాల అనిల్, గొ బ్బి అబ్రహం, శిల్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య జయంతి

*నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త*

దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతిని శుక్రవారం నేరేడుచర్ల లో నికాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నేరేడుచర్లమండల. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరిప్రకాష్ చిల్లేపల్లి చైర్మన్ రమణారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి సైదిరెడ్డి మచ్చ శీను మత్స్య సహకార సంఘం చైర్మన్ పెర బోయినవీరయ్య మాజీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య మాజీ సర్పంచులు ఆకారం వెంకటేశ్వర్లు కోడిద మనోజ్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఖాదర్ పాండు నాయక్ కొణతం రామ్ రెడ్డి గజ్జల కోటేశ్వరరావు గుంటూరు శ్రీను మోదాల వెంకట సైదులు పేర్వాల రంగారెడ్డి మేకల వెంకట్ రెడ్డి గోపి మదుకార్ రెడ్డి సారెడ్డి బాల్ రెడ్డి గంట సైదులు వీరబాబుపగిడి నవీన్ తురకసైదులు కొండల్ పాల్గొన్నారు




# విద్యార్థులకు నోటుబుక్స్ పెన్సిల్స్ పంపిణీ



*నేరేడుచర్ల జులై 4ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలందాచారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి. జిల్లా కౌన్సిల్ సభ్యులు జీలకర్ర రామస్వామి ల ఆర్థిక సహకారంతో 3500 రూపాయల విలువ గల నోట్ బుక్స్ కాపీలు పెన్సిల్స్ బల్పాలు మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో పాఠశాలఇన్ చార్జ ప్రధానోపాధ్యాయులుయడవల్లి సత్యనారాయణ రెడ్డి పెన్షనర ల సభ్యులు బండి బుద్ధారెడ్డి. ఉప్పుల లక్ష్మారెడ్డి గ్రామ పెద్దలు రంగారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో వారాహిణి నవరాత్రి మహోత్సవాలు



*నేరేడుచర్ల జులై 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో నిర్వహించిన వారాహిణి నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ముగిశాయి, ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక మండపంలో ఏర్పాటు చేసిన వారాహిణి అమ్మవారిని ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలోప్రత్యేకంగా అలంకరించి వేద పండితులచే వేదమంత్రాలతో చండీయాగాన్ని నిర్వహించారు, ఆలయంలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారిని పూలమాలలతో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, వారాహిణి మాలదారులతో. మహిళలతో. భక్తులతో ఆలయం కిటకిటలాడింది, పూజ కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి. ప్రధాన కార్యదర్శి నాగెండ్ల శ్రీధర్. మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి. శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి. మెట్టు వేణు గోపాల్ రెడ్డి. బాల వెంకటేశ్వర్లు. ఉప్పుల కృపాకర్. కందిబండ శ్రీనివాసరావు. ఏమి రెడ్డి శంకర్ రెడ్డి. ముజ్జా కిషోర్. లక్ష్మణాచారి. అనంతరెడ్డి. రాము తదితరులు పాల్గొన్నారు

## రాజపేటలో వివేకానందుని వర్ధంతి

రాజపేట జూలై 4 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఆయన 123వ, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం:



రాజాపేట, జూలై 4 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి ని పురస్కరించుకొని మండల కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్ ఆధ్వర్యంలో రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. తెలంగాణ సమాజం ఆ మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ కేంద్రంగా దొడ్డి కొమరయ్య స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నెమిల మహేందర్ గౌడ్, బాల్ రెడ్డి, కురుమ సంఘం నేతలు కాకల్ల శ్రీకాంత్ ,పోసుగొండ బాబు, వివిధ కులసంగల నేతలు ప్రజాసంఘాల నేతలు పల్గొన్నన్నారు.

## 4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.



రాజాపేట జూలై 4 ప్రభాతవార్త

సంఘటితీత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించేదుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉప్పసహరించు కోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రాజపేట మండల కేంద్రంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షి ంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, ఆటో మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం (ఎస్. కే. ఎం) జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాహుపేట వెంకటయ్య, ఏఐటీయూసీ నాయకులు నీలా నరసింహులు, ఆకుల శ్రీశైలం, నీలా జహంగీర్, యాకిడి ప్రసాద్, ఒరుగంటి సిద్దులు, నంగి కృష్ణ, రాములు, దేవి మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రదర్శన



రాజపేట, జూలై 4 ప్రభాతవార్త

రాజపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే పాల్గొనే కాంగ్రెస్ మహాసభకు తరలి వెళ్లారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాజపేట మండలం లోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ నాయకత్వంలో ప్రత్యేక వాహనాలలో వెళ్లారు.

## సిపిఐ కార్యదర్శి కి సన్మానం



రాజాపేట జూలై 4 ప్రభాతవార్త

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ ఆఫీసులో శుక్రవారం ఆరుట్ల రామచంద్ర రెడ్డి కమలాదేవి ఫౌండేషన్ కుట్టు మిషన్ శిక్షణ మహిళలు సిపిఐ గ్రామ కార్యదర్శి మూల హరినాథ్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొల్లు రాజయ్య, మండల కార్యదర్శి చిగుర్ల లింగం, భవన నిర్మాణ జిల్లా సాయ కార్యదర్శి బహుపేట పేట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మికి గొంగిడి నివాళి



రాజాపేట జూలై 4 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టబత్తిని మల్లికార్జున్ తల్లి వెంకటలక్ష్మి దశదినకర్మ సందర్భంగా శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై నివాళి అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కటకం వెంకటేష్, మాజీ సర్పంచులు గుర్రం సిద్దిరాములు, రామిండ్ల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, పార్టీ సీనియర్ నాయకులు నల్ల అశోక్, బింగి బాలరాజు, భోగరాజు, కలకుంట్ల పోచయ్య, కటకం చిన్న వెంకటేష్, కలకుంట్ల కొమురయ్య, బింగి శివరాజ్, గంజి పాండు, నల్ల శంకర్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



రాజాపేట జూలై 4 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రోశయ్య చిత్రపటానికి ఎంపీడీవో నాగవేణి పూలమాల వేసారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను ఎంపీడీవో నాగవేణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి, కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు

## యాదగిరి గుట్ట వార్త



## బాట కబ్జాపై తీన్మార్ మల్లన్న కు ఫిర్యాదు



ఆలేరు జూలై 4 ప్రభాతవా ర్త

ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం నుంచి చినకందుకూరు గ్రామాన్ని కలిపే లింకు రోడ్డు ను బర్మ మల్లయ్య, బర్మ కిష్టయ్య కబ్జా చేసి ఎస్టీ ఎరుకల కుటుంబాలు, కుటుంబాలు 200 మంది రైతులను ఇబ్బంధులకు గురి చేస్తున్న విషయమై శుక్రవారం గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు ,రైతులు హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మల్లన్న వెంటనే స్పందించి ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులకు ఫోన్ చేసి గిరిజనులకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బాటను వెంటనే పునరుద్ధరించాలని ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులును ఆదేశించారు .ఈ కార్యక్రమం లో నాయకులు జంపాల శ్రీనివాస్,బహుదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, కుండె సంపత్, కూల్ల రామ్ నర్సయ్య, వస్పరి రమేష్,రాయపురం శ్రీనివాస్, రాయపురం ఎల్లయ్య, రాయపురం భాస్కర్, పడతం వెంకటేష్, చిన్నం వెంకటేష్, దొంతుల రాములు, దొంతుల సరేష్, రాయపురం శోభ, రాయపురం లక్ష్మి ్మ, పరశురాములు, పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



ఆలేరు జూలై 4 ప్రభాతవార్త

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 79 వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో మాజీ మున్సి పల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. .తెలంగాణ సాయుధ పోరాట యోధుడు వీరుడు దీరుడు, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటంలో తొలి అమరుడైన మన కురుమ ముద్దుబిడ్డ దొడ్డి కొమురయ్య కురుమ ఆశలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల అండ్ మేకల పెంపకదారుల ఉపాధ్యక్షుడు జల్లి నరసింహులు , జూకంటి శంకర్ ,పత్తి వెంకటేష్ కొన్నె మల్లేష్ ,ఎగ్గిడి శ్రీనివాస్, పేరపురాములు, చిన్ని అబ్బ సాయిలు, జెట్టా సిద్దులు, జూకంటి ఉప్పలయ్య, ఎమ్మె కళ్యాణ్, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు అరెస్ట్

రాజాపేట జూలై 4 ప్రభాతవార్త

రఘునాథపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా: తుంగ బాలుని శుక్రవారం హైదరాబాద్ తన నివాస గృహంలో పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి కొనసాగించలేరని బాలు అన్నారు. నిరుద్యోగులు చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా: తుంగ బాలు ని తిరిగి మళ్లీ ఉదయం హౌస్ అరెస్ట్ చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు.ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని చెప్పిందో తక్షణమే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలన్నారు.

# తప్పుడు నిర్ణయాలు జీవితాన్ని ప్రశ్నార్ధకం చేస్తాయి

.సూర్యాపేట జూలై 04 ప్రభాతవార్త:

రూరల్ పోలీస్ స్టేషన్ పరిది లో గల ఇమాంపేట వద్ద తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాల ను శుక్రవారం ఎస్పి నరసింహ సందర్శించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవడం, లక్ష్య సాధనకు పట్టుదలతో నిరంతర కృషి చేయడం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులకు సృజనాత్మక అంశాలను వివరించారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి రావాలి ఉత్తమమైన, ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకోవాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.అందరికీ జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు.నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివా, నేను ఈ స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు అందరూ సహాయసహకారాలు అందించారు. మంచి మనసు మంచి మార్గంలో నడిపిస్తుంది, చెడు ఆలోచన చెడు వైపు నడిపిస్తుందన్నారు. వత్తిడికి గురవకుండా విద్యార్థులు బాగా చదువుకోవాలి.



గడిచిన సమయం తిరిగిరాదు,.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, , కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చేసిన సేవలు మరువలేనివి

తుంగతుర్తి . జులై 4. ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ ఆర్యవైశ్య మహాసభ వ్యవస్థాపకులు కొనిజేటి రోశయ్య, జయంతిని అధికారంగా నిర్వహించాలని , రోశయ్య చేసిన సేవలు సమాజంలో మరువలేనివని జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహ వద్ద ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఓరిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటేనే సమాజంలో పేద ప్రజలకు సేవా దృకృథంతో ముందుకు సాగేవారని, ఆర్యవైశ్యుల ఐక్యమత్యంతో రానున్న రోజుల్లో రాజకీయంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఆర్యవైశ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్, ఈగ లక్ష్మయ్య, గోపారం సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శిగా ఈగ నాగన్న, కోశాధికారి మా శెట్టి వెంకన్న భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి బుద్ధ వీరన్న తల్లాడ శ్రీనివాస్, ఒరుగంటి అశోక్, ఒరుగంటి సుభాష్ ,విజయ్ ,వెంకట నరసయ్య తల్లాడ బిక్షం, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

మోతె..జులై 4 ప్రభాత వార్త.

.ఇకుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ఉద్యోగస్తులకు పీఆర్ సీ ప్రకటించాలని టీఎస్ యుటీఎఫ్ మోతె మండల శాఖ కార్యవర్గ సమావేశంలో జిల్లా కోశాధికారి జి. వెంకయ్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు భవిషత్ లో తమ కోసం, తమ కుటుంబ అవసరాలు కోసం తమ జీతం నుండి జీపీఎఫ్, టీజీఎల్ఐసీ లలో డబ్బులు దాచుకుంటారు. ఉపాధ్యాయులు తమ ఆరోగ్యం కోసం, గృహ నిర్మాణం కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం గత రెండు సంవత్సరాల నుంచి ఈ డబ్బుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లులను పెండింగ్ లో పెడుతున్నది. సకాలంలో బిల్లులు రాక ఉపాధ్యాయులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డి. లాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకు ఉపాధ్యాయులను వినియోగించవద్దని, అవసరం అయితే పర్యవేక్షణకు కొన్ని పోస్టులు మంజూరు చేసి ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు, మండలాలకు విద్యాధికారుల పోస్టు ఖాళీగా



ఉన్నదని, వాటిని ఇన్చార్జిలతో నడపిస్తున్నారు. కావున అన్ని జిల్లాలకు, అన్ని మండలాలకు పూర్తిగా విద్యాధికారులను నియమించి ప్రభుత్వ విద్యారంగాని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలె శీనయ్య, ఉపాధ్యక్షులు కె. సాయిశాం, ప్రధాన కార్యదర్శి డి. నరేందర్, కోశాధికారి డి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు బి. పాపిరెడ్డి, జి. నరసింహారావు, కృష్ణా, చాంప్లా తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే విద్యార్థుల మెస్‌చార్జీలు విడుదల చేయాలి

మిర్యాలగూడ, జూలై 4 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతుందని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యులు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ ఎస్ఎఫ్ఐ కమిటిఅధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజన




హాస్టల్ విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గత 6 నెలల బకాయిలోఉన్న మెస్‌చార్జీలు వెంటనే విడుదల చేయాలన్నారు. గిరిజన అశ్రమ,వసతి గృహాలలో వందశాతం విద్యార్థులు ఫలితాలు సాధించారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నగిరిజన హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ఎస్సీ,ఎస్టీ, బిసి వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు కుర్రా సైదానాయక్, డివిజన్ అధ్యక్షుడు మూడావత్ జగన్‌నాయక్, వీరన్న, అంజి, రంగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు.

త్రిపురారం. ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ని వా ళు ల ర్పిం చా రు .



అనంతరం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ ఆ ర్థిక నిపుణుడిగా, పరిపాలన దక్షుడిగా, అజాతశత్రువుగా అం దరి మన్ననలు పొంది సుపరి పాలన అందించిన రాజనీతిజ్ఞుడిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ సహాయకులు మహేష్, బుర్రి సరిత సిబ్బంది మంజుల, మణికంఠ తదితరులున్నారు.

# సూర్యాపేట వార్త

## కాంగ్రెస్ పార్టీ సమ్మేళనానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

తుంగతుర్తి. జులై 4. ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ వాహనాల్లో శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో గెలవాలని అన్నారు . గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సమ్మేళనానికి తరలి వెళ్తున్నట్లు తెలిపారు.తరలి వెళ్లిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సగ్గం నర్సయ్య, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, యనగందుల సంజీవ, పెద్దబోయిన అజయ్, కొండ రాజు, నాగరాజు, రమేష్, అబ్దుల్, కరీం, యాకన్న ఉన్నారు.

## చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

తుంగతుర్తి . జూలై 4. ప్రభాతవార్త:

మెడలో నుంచి గొలుసు అపహరించిన కేసు విషయంలో చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా తీర్పు చెప్పారు . కేసుకు సంబంధించిన వివరాలు మండలంలోని బాపనిబాయి తండాకు చెందిన లకావత్ తార ఏప్రిల్ 23. 2021 వ్యవసాయ పనులు చేసుకొని ఇంటికి వస్తూ ఉండగా మండలంలోని గానుగ బండకు చెందిన పోలెపాక రమేష్ ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసును అపారించుకొని వెళ్ళాడు. ఈ విషయమై ఆమె తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై డానియల్ కుమార్ కేసు నమోదు చేశారు .ఆ తర్వాత వచ్చిన ఎస్ఐ ఏడుకొండలు, క్రాంతి కుమారులు దర్యాప్తు జరిపారు. నిందితుడు నుండి గొలుసును స్వాధీనం చేసుకొని కోర్టు ద్వారా బాధితురాలకు అప్పగించారు. కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా శుక్రవారం న్యాయమూర్తి కేసును విచారణ చేసి సాక్షదారాలను పరిశీలించిన అనంతరం నిందితునికి ఏడాది పాటు జైలు శిక్ష విధించారు. కేసు విచారణకు సహకరించిన పిపి లక్ష్మణ్ నాయకులు మరియు కోర్ట్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ను అధికారులు అభినందించారు

## ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి

మద్దిరాల/ జూన్ 4: ప్రభాత వార్త:

మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మద్దిరాల మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమాలకు పెట్టింది పేరుఅని రక్తధారలు పారిన యుద్ధ భూమిలో శత్రువుని గడగడలాడించిన కడవెండి. ఆ ఊరు పేరు వినగానే ముందు గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరులో అమరులైన తొలివీరుడు దొడ్డి కొమరయ్య అని విస్నూర్ రామచంద్రారెడ్డి, దొరసాని జానమ్మ అరాచకాలను ఎదిరిస్తూ జులై 4న కడవెండి వీధుల్లో కొమురయ్య ప్రదర్శన చేశారు. రౌడీల కాల్పుల్లో ఆయన నేలకొరిగారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల లింగయ్య, భూతం వీరన్న,నూకల రేణుకుమార్, గుండగాని మహేష్,వల్లపు మహేష్, భూతం రాజు, కొమ్ము మహేష్, సృష్టి చారి తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

భువనగిరి, జూలై 4 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వీర గాథను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాలని జి.ఎం.పి.యస్. జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా భువనగిరి జగదేవ్ పూర్ చౌరస్తాలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం కుల, మతాలకు అతీతంగా మట్టి మనుషులు సైతం ఆయుధాలు పట్టుకొని సాయుధ పోరాటంలో పాల్గొని ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు కులం తోకలు, మత రంగులు పులిమి తమ రాజకీయ ప్రయోజనాల కోసం పాలకవర్గాలు వాడుకుంటున్నాయని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సామాజిక ప్రజా సంఘాలు, వృత్తి సంఘాలను పిలవకుండా అవమానించి నామమాత్రంగా నిర్వహించారని ఆరోపించారు. భవిష్యత్తులో జరుగబోయే మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో జరిగేలా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని, జిల్లా కేంద్రంలో ఎకరం భూమి కేటాయించి దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహం, విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దయ్యాల నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, మద్దెపురం బాల నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్, జెట్ట చిరంజీవి, దేవనూరి బాలయ్య, పాక జహాంగీర్, క్యాసాని నవీన్, పర్వతి దశరథ, అశోక్, ఆంజనేయులు, బుడుమ సురేష్, తోటకూర రవీందర్, ఐతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలు పరిష్కరించడమే బిఆర్ఎస్ లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 4 ప్రభాతవార్త:



భువనగిరి పట్టణం లోని జగదేవపూర్ రోడ్డు, బ్రిడ్జిపై గుంతల మయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న క్రమంలో స్థానికులు భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డిని కలిసి పలుమార్లు మొర పెట్టుకోగా రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులకు ఆదేశించారు. నెల రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతుండడంతో శుక్రవారం బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సిమెంట్ కంకర తో గుంతలు పూడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం యూత్ అధ్యక్షులు పెంట నితీష్, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఎండీ ముజీబ్, రామకృష్ణ, వేముల కృష్ణ, మనీష్, పోకల శివ, సైదులు, బురాన్, శ్రవణ్, విక్రాంత్, వసీమ, వినోద్, రొయ్యల పవన్, అమిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ సక్రమంగా నిర్వహించాలి

భువనగిరి రూరల్ జూలై 4 ప్రభాతవార్త



:ఓటరు జాబితా సవరణలో బీఎల్ ఓ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఓటరు జాబితా సవరణపై భువనగిరిలో బీఎల్ ఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సులో హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే నూతన ఓటరు నమోదు, సవరణ, తొలగింపు, బదిలీ, ఫొటో మార్పిడి తదితర సవరణలను చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున బల్కుగా వచ్చే ఫారాలు, ఒకే వ్యక్తి పెద్ద మొత్తంలో ఇచ్చే ఫారాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరూ ఓటరు జాబితాలో చేరేలా చైతన్యపరచాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అంజిరెడ్డి, రిసోర్స్ బాలరామ్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు(ఎం) జూలై 4 ప్రభాతవార్త:



వీధికుక్కల దాడిలో ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలైన ఘటన ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పారుపల్లి గ్రామానికి చెందిన నాగవల్లి నరసింహ చారిని వీధి కుక్కలు వృద్ధుడిని వెంటాడి తీవ్ర గాయాల పాలు చేశాయి. హుటాహుటిన కుటుంబీకులు వృద్ధుడిని ఆత్మకూర్ మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. వీధి కుక్కల దాడిని నిర్మూలించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మిర్యాలగూడ. జూలై 4 ప్రభాతవార్త

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీ ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకులు ఎం డీ షోయబ్ అన్నారు. నిరుద్యోగుల చలో సెక్రటేరియట్ పిలుపు నేపథ్యంలో శుక్రవారం పోలీసులు బీ ఆర్ ఎస్ వీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. ఎన్నికల హామీ మేరకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. అరెస్ట్ అయినవారిలో అంజియాదవ్, శ్రీధర్ నాయక్, సైదా నాయక్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట టౌన్, జూలై 04, ప్రభాతవార్త:



హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగే సామాజిక న్యాయ సమరభేరి సభకు జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ నుంచి శుక్రవారం ఆత్మకూర్ (ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి శిగ శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను 18 నెలల స్వల్పకాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. సామాజిక న్యాయ సమరభేరి సభకు తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల పెదవీరారెడ్డి, వంగేటి కేశవ రెడ్డి, ప్రతాపరెడ్డి జమండ్ల సత్యనారాయణ రెడ్డి, నాయని రామ్మూర్తి, గంపల శాంతి కుమార్ వి, సతీష్, తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలలి

సూర్యాపేట జూలై 04 ప్రభాతవార్త:

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమ అధికారి శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య త్యాగానికి వెల కట్ట లేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టి జీ ఎన్ జీ ఓ ఎస్ సెక్రటరీ దున్న శ్యామ్, సంఘ నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

ఆత్మకూరు(ఎం), జూలై 04 ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని కురుమ సంఘం అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచి బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన వీరుడు అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం, పన్నులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు కోరే బిక్షపతి, మాజీ అధ్యక్షులు కోరే బీరప్ప, కార్యదర్శి మజ్జిగ శ్రీశైలం, మజ్జిగ నరసయ్య, మల్లా బీరయ్య, కోరే యాదగిరి, కడకంచి రమేష్, మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమ్మేళనానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ. జూలై 4 ప్రభాతవార్త

హైదరాబాద్లో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుల సమ్మేళనానికి మిర్యాలగూడ నుంచి కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నాయకుల వాహన శ్రేణి ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ దేశ రెడ్డి శేఖర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పొదల శ్రీనివాస్. 25 వార్డు ఇన్చార్జ్ గోదాల రామ్ జానకి రామ్ రెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బసవయ్య గౌడ్. నాయకులు సా రెడ్డి శంకర్ రెడ్డి. గుండు నరేందర్ గౌడ్. పుట్టపాక శ్రీనివాస్ పొదిలి వెంకన్న యాదవ్. సిద్దు నాయక్. తుమ్మలపల్లి రాజశేఖర్. ధనావత్ భాస్కర్ నాయక్.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

.తిరుమలగిరి జూలై 4(ప్రభాతవార్త

.తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. శుక్రవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వర్ధంతిని నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.వైద్యం, ఉద్యోగం, ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, సిపిఎం పార్టీ



మండల కమిటీ సభ్యులు కదారి లింగయ్య, చిత్తలూరు సోమయ్య, తిరుమలగిరి శాఖ సభ్యులు భిక్షం, కొమ్ము సోమయ్య, సామాజిక తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తగట్టు మల్లయ్య, చేను శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యం లో కృతజ్ఞత కార్యక్రమం

తిరుమలగిరి జూలై 4 ప్రభాతవార్త



.తెలంగాణ లోని చేనేత ఆధారిత వృత్తి దారులకు లక్ష రూపాయల లోపు చేనేత ఋణ మాఫీ చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి కి తిరుమలగిరి మండల చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యం లో చేనేత సహకార సంఘము ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమాన్ని తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. రాములు,ఎలె అంజయ్య గజ్జెల ఉపేందర్,మూడ వెంకన్న, వంగరి సూర్యనారాయణ, వంగరి ఉపేందర్, వంగరి సోమయ్య,వంగరి సోమకృష్ణ,వీరబత్తిని మల్లయ్య, మేతుకు ఉపేందర్,అక్కల ఉప్పలయ్య, వంగరి రమేష్,మద్దూరి ఉమేష్, ఏనగందుల రవి,మంచే అంబాదాస్, వెంగలి పాండయ్య, వీరబత్తిని మురళీ,అమృతం రాజు, వంగరి రాములు, దుస్స సత్యనారాయణ, వెంగలి మధు,మద్దూరి గోవర్ధన్, వంగరి కిషన్,కొక్కుల సోమనర్సయ్య, కోట రాములు,కోట సిద్ది రాములు, వంగరి కోటయ్య,పొట్టబత్తుల శంబయ్య, మూడ నాగరాజు,మిర్యాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ల నమోదు చేపట్టాలి:

త్రిపురారం. ప్రభాతవార్త:



భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు బూత్ స్థాయి అధికారులు వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్( రెవె న్యూ) జె. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించినబూత్ స్థాయి అధికారుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు అర్హులైన వయోజనులందరూ ఓటర్లు గా నమోదయ్యేలా చూడడంతో పాటు, 18 ఏళ్ళ నిండిన వారందరూ ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తుల విచారణలో పూర్తి ఆధారాలను పరిశీలించి పారదర్శకంగా ఓటర్ల నమోదు చేపట్టాలన్నారు. మండలంలోని 50 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులుగా విధులు నిర్వహిస్తున్న మీరందరూ ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రామావత రవి నాయక్, శిక్షకులు తదితరులున్నారు.

## బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మోతె.. జూలై 4 ప్రభాత వార్త..

రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకుకాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన నిర్వహిస్తున్న బూతు స్థాయి కార్యకర్తల బహిరంగ సభకు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం తరలివెళ్లారు.

## సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన సివిల్ సప్లై డైరెక్టర్.



తిరుమలగిరి జూలై 4 ప్రభాతవార్త.

ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే సీఎం సభ స్థలాన్ని సివిల్ సప్లై డైరెక్టర్ ముజామిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సభ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ పి .రాంబాబు, ఆర్డీవో వేణుమాధవ్ రావు, తహసిల్దార్ బి.హరి ప్రసాద్, సివిల్ సప్లై డి సి ఎస్ఓ డిప్యూటీ ఈ ఈ ఉన్నారు.

# ఆత్మీయులు అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు

## అడుగడుగున ప్రజానీరాజనాలతో సాగిన అంతిమయాత్ర

. త్రిపురారం. ప్రభాతవార్త:



తెలంగాణ మలి ఉద్యమ కళాకారుడు, ప్రజా గాయకుడు బొట్టు శీను ఆకస్మిక మరణంతో మాటూర్ గ్రామమం తా భోరుమంటూ దుఃఖ సాగరంలో మునిగింది. చిన్న, పెద్ద, కులం,మతం తేడా లేకుండా అందరితో కలివిడిగా తిరిగిన బొట్టు శీను ఇక మన మధ్య లేడని నిజం జీర్ణించుకోలేని మాటూర్ ప్రజలు, అభిమానులు, ఆత్మీయులు, బంధువులు, కళాభిమానులు ఆయన మృతదేహంపై పడి కన్నీటి పర్యంతమయ్యారు. శుక్రవారం ఆయన మృత దేహాన్ని సందర్శించిన పలువురు అభిమానులు, జిల్లాలోని పలు మండలాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అశేష ప్రజానీకం, ఆత్మీయుల, అభిమానుల అశ్రునయనాల మధ్య కన్నీటి పాటతో గజ్జె కట్టి గళం విప్పి ఆయనఅంతిమయాత్రలో పాల్గొని" బొట్టు శీను అమర్ హై అంటూ ఘనంగా నివాళులర్పించారు. సహచర కళాకారులు రాష్ట్ర సాం స్కృతిక సారథి కళాకారులు బచ్చలకూరి శీను, నకిరే కంటి కిరణ్, బీసీ కళామండలి నాయకులు రామలింగం ఆధ్వర్యంలో కళాకారులు నకిరే కంటి వేణు, రేపూరి వీర ప్రతాప్, వేణు నాగిళ్ల కొండల్, నల్ల శీను, నాగలక్ష్మి మ్మ, వెంకటమ్మ,మంజుల, మల్లిక తదితర మిత్ర బృందం సహ చర మిత్రుడు అమరుడు బొట్టు శీ నును స్మరించుకుంటూ



బాధా త ప్త హృదయంతో బరువెక్కిన గుండెలతో ఆలపించిన పాటలు పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామమంతా తమ కుటుంబ సభ్యున్ని కోల్పోయినట్లు ఇంటిల్లిపాది బొట్టు శీను ను కడసారి చూసి యాత్రలో పాల్గొని నివాళులర్పించారు. పలువు రి ప్రముఖుల సంతాపం.... మలి ఉద్యమ కళాకారుడి గా ప్రజా గొంతుకై పలు వేదికలపై తెలంగాణ వాదంతో పాటు, సామాజిక చైతన్య గీతికలు, ప్రజా సమస్యలపై ఆయన ఆలపించిన పలు పాటల వీరుడు బొట్టు శీను మృతిపై పలు లురు సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, తెలంగాణ మలి ఉద్యమకారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ అవిరెండ్ల ధ్ర మట్టయ్య లతో పాటు పలువురు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ప్రజాప్రతిధులు, ఉద్యోగ,ఉపాధ్యాయ, పలుకుల, ప్రజా సంఘాలు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. చిన్న వయసులోనే సామాజిక స్పృహతో పలు కార్యక్రమాలు చేయడంతో పాటు కులమత రాజకీయాలకు అతీతంగా అందరి ఆదరాభిమానాలు చూర గొన్న ఆయన త్యాగదనుడ ని పలువురు కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం గ్రామంలో స్మృతి చిహ్నం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన బాల్యమిత్రులు తెలిపారు.

## పాల సంఘం సొసైటీ చైర్మన్ గా మామిడి సోమయ్య

నాగారం జూలై 4 ప్రభాత వార్త



నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామ పాల సంఘం సొసైటీ చైర్మన్ గా మామిడి సోమయ్య ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుక పన్నట్లు సొసైటీ సూపర్వైజర్ ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాల సంఘం సొసైటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మామిడి సోమయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహక రించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పాల సంఘం సొసైటీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో పాలకేంద్రం నిర్వాహకులు కుంభం లింగయ్య కమటం శ్రీనివాస్ సభ్యులు మల్లెపాక యాదగిరి చెలిమల కర్రయ్య మామిడి చంద్రయ్య చిత్తలూరి రేణుక గొలుసుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలి

**రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలిచేందుకు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ హనుమంతు రావు**





*భువనగిరి రూరల్ జూలై 4 ప్రభాతవార్త*

::ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలిచేందుకు కృషి చేయాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిదెందుకు కృషి చేయాలన్నారు శుక్రవారం భువనగిరి పట్టణ శివారులోని మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు సాయంత్రం అందించే స్నాక్స్ ని పరిశీలించారు. హాస్టల్ కిచెన్ ను తనికి చేసి నూతన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. వంట గదిలో నిల్వ ఉన్న కూరగాయలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు .పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ అడ్మిషన్ లు పెరిగేలా చూడాలని అన్నారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*డిండి, జూలై 4, ప్రభాతవార్త*





ు, రెసిడెన్షియల్ పాఠశాలలు, విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ రెసిడెన్షియల్ పాఠశాలు, కళాశాలలు, కేజీబీవీ లలో మౌలిక సదుపాయాల విషయమై జిల్లా కలెక్టర్ శుక్రవారం నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి)మండల క్రేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ శిరీష ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో డ్రైనేజ్ ,వాటర్ పైప్ లైన్ సమస్య ఉందని ,ఈ విషయం ఇదివరకే ప్రభుత్వానికి నివేదించామని, కోతుల బెడద ఉందని, సోలార్ ఫెన్సింగ్ కావాలని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి , రెసిడెన్షియల్ పాఠశాలల జోనల్ అధికారి విద్యా రాణి, ఎంఈఓ గోపియా నాయక్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 ప్రభాతవార్త*



కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలో గంజాయి రవాణ, అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదంతో అణిచివేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ జి.చరమందరాజు, గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు ఆంధ్రా ప్రాంతం నుంచి కొంతమంది గం జాయి సరఫరా చేస్తు దొంగచాటుగా విద్యార్థులకు, యువకులకు వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి చర్యలను నిరోధించడానికి ఆంధ్రాప్రాంత సరిహద్దుల్లో తనిఖీలు విస్తృతం చేశామని, అలా వాహనాల తనిఖీలో గతంలో కోదాడ పరిధిలో వాహనాల్లో తరలిస్తున్న వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకొని పలు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లిలో ఈనెల 4న ఉదయం 7గం.ల సమయంలో స్థానిక ఎస్ఐ నరేష్‌కు వచ్చిన సమాచారం మేరకు ముగ్గురు యువకులు గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామశివారు లోని కాలువపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో డంపింగ్‌యార్డు వద్ద ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట గ్రామానికి చెందిన బొట్ల బాలకృష్ణ, హుజూర్‌నగర్ పట్టణం గోదాం బజార్‌కు చెందిన షేక్ నజీర్, హుజూర్‌నగర్ పట్టణం గోవిందపురంకు చెందిన కొప్పుల శ్రీకాంత్‌లు కొంత గంజాయి పంచుకుంటుండగా పట్టుకొని విచారణ చేయగా బేతవోలుకు చెందిన గణపవరపు శ్రీకాంత్ ద్వారా గంజాయి తెచ్చినట్లు చెప్పడంతో గణపవరపు శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుడు శ్రీకాంత్‌ను విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరుకు వెళ్లి కార్తీక్ అనే వ్యక్తి వద్ద రూ.8 వేలకు 4 కేజీల గంజాయి తెచ్చి కొంత తన వద్ద ఉంచుకొని రాయినిగూడెం సమీపంలో అరెస్ట్ చేయబడిన నిందితులకు ముగ్గురికి 330 గ్రాముల గంజాయి అమ్మినట్లు తెలిపాడన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి గణపవరపు శ్రీకాంత్ వద్ద 2 కేజీల 30 గ్రాముల గంజాయి, ఒక సెల్‌ఫోన్‌తోపాటు నిందితులు నలుగురి వద్ద నుంచి మొత్తంగా 2 కేజీల 350 గ్రాముల గంజాయి, రూ.58, 750లనగదు, 2 సెల్‌ఫోన్లు, ఒక పల్సర్‌బైక్ స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దా యిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కళాశాలలు, పాఠశాలల్లో ఎన్డీ మత్తు పదార్థాల నివారణ విషయంలో అవగాహన చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టామని, అయినా మత్తు పదార్థాల అమ్మకాలు, కొనుగోలు కొనసాగుతున్నాయని వాటిని నివారించడంలో ముఖ్యంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు పోలీస్‌శాఖతో కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది నాగ రాజు ,సురేష్, అవినాష్, శంభయ్య, నగేష్ తదితర పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శుక్రవార అభిషేకములు

*మేళ్లచెరువు జూలై 4 ప్రభాతవార్త*



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శుక్రవారం సందర్భంగా శుక్రవార ప్రత్యేక అభిషేకములు, పా లాభిషేకములు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చాలి

**ఆర్డీవో శ్రీనివాసులు**

*మేళ్లచెరువు జూలై 4 ప్రభాతవార్త*




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గల సమావేశం హాల్‌లో శుక్రవారం జరిగిన బిఎల్‌వో బూత్ లెవల్ అధికారుల అవగాహన శిక్షణ సదస్సులో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ బిఎల్‌వోలు ప్రతి ఇంటికి శ్రద్ధగా వెళ్లి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని, ఓటర్ల జాబితాల పరిశీలన నిష్పక్షపాతంగా సమర్ధవంతంగా నిర్వహించాలని ఓటర్ల జాబితాలలో పేర్లు, వారి వివరాలు, చిరునామా, లింగము, ఫోటోలు తదితర అంశాలలో ఏమైనా పొరపాట్లు ఉన్న ఎడల వాటిని సవరించాలని, వివాహంతో వచ్చిన కొత్త కోడళ్ల పేర్లను నమోదు చేయాలని, కూతుళ్ల వివాహంతో అత్తవారింటికి వెళ్లిన వారి ఓట్లను ఆ ప్రాంతానికి బదిలీ చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా లలో సవరణకు 6 మరియు 7మరియు 8 ఫారాలను తగు జాగ్రత్తగా నింపాలని, రాజ్యాంగంలో ఓటుహక్కు చాలా విలువైనదని, ముఖ్యమైందని అన్నా రు. ఓటర్ల జాబితాల పరిశీలనలో, సవరణలో బిఎల్‌వోలదే ముఖ్యమైన, కీలకమైన బాధ్యత అని అన్నారు. ఓటర్ల జాబితాల పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, సవరణలు, దిద్దుబాట్లు ఫారాలను నింపే విధానం, ఎన్నికల నిర్వహణ అనేక విషయముల గురించి మాస్టర్ ట్రైనీలు కె.సైదులు, ఎం.సందీప్‌లు సుదీర్ఘంగా వివరంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ సదస్సులో అధికారులు లూనావత్ శ్రీధర్‌నాయక్, రామిడి జానకిరాంరెడ్డి, హసావత్ సుశీల, మహ్మద్ మోషన్ బాబా, తోకల వెంకటేశ్వర్లుతోపాటు అన్ని గ్రామాలకు చెందిన 43 మంది బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## శ్రీ ఆండాళ్ అమ్మవారికి సేవోత్సవం



*యాదగిరిగుట్ట జూలై 4 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు వీధిలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## అసెంబ్లీ మీడియా సలహా మండలి మెంబర్‌గా అశోక్ నియామకం

*యాదగిరిగుట్ట, జూలై 4 రభతవార్త*



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా సలహా మండలి మెంబర్ గా మాసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సుంచు అశోక్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం నాడు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన సుంచు అశోక్ దాదాపు 20 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. గతంలో యాదగిరిగుట్టలో 1999 సంవత్సరం నుంచి ప్రజా పోరు, సూర్య దినపత్రిక లో మండల రిపోర్టర్ గా పని చేశారు. 2011 నుంచి హైదరాబాదులో నమస్తే తెలంగాణ, ఆంధ్రప్రభ స్టేట్ బ్యూరోలో పని చేశారు. ఇప్పుడు విజయక్రాంతి దినపత్రికలో పనిచేస్తున్నారు. స్పీకర్ ఉత్తర్వుల ప్రకారం రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. తనను అసెంబ్లీ మీడియా సలహా మండలి మెంబర్ గా నియమించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి, స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి సుంచు అశోక్ ధన్యవాదాలు తెలియజేశారు. కాగా, 15 మందితో ఏర్పాటు చేసిన మీడియా సలహా మండలి లో చైర్మన్ గా ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ గా పోలోజు పరిపూర్ణాచారి, సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులైన అయితరాజు రంగారావు, బొడ్లపాటి పూర్ణచంద్రారావు, ఎల్ వెంకట్రాం రెడ్డి, పొలంపల్లి ఆంజనేయులు, ఎం పవన్ కుమార్, భీమనపల్లి అశోక్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సురేఖ అబ్బూరి, మహమ్మద్ నయీమ్ వజాహత్, బసవపున్నయ్య , ప్రమోద్ కుమార్ చతుర్వేది, సుంచు అశోక్, బీహెచ్ఎంకే గాంధీ నియమితులయ్యారు.

## ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి

*: యాదగిరిగుట్ట, జూలై 4 ప్రభాతవార్త*



వివిధ వ్యాధులతో వచ్చే పేషెంట్లకు ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం యాదగిరి గుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఆసుపత్రి లో ల్యాబ్, ఫార్మసీ, ఎమర్జెన్సీ వార్డు లను పరిశీలించారు. ఆసుపత్రి లోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపి రిజిస్టర్ ని చెక్ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉండి.. వైద్యం కోసం వచ్చిన వారికి సకాలంలో స్పందించి వైద్యం అందించారు ఆసుపత్రికి ఎంత మంది గర్భిణి స్త్రీలు వస్తున్నారని, ఎంత మంది చెకప్ చేసుకుంటున్నారని, వాళ్ళకి ట్రీట్మెంట్ సరిగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఫార్మసీలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజు అనధికారిక గైర్హాజరు కారణంగా షోకాజ్ నోటీస్ జారీ చేసారు.

# ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో చేరాలి

*కొండమల్లేపల్లి,4జులై,ప్రభాతవార్త:*

ప్రతి ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ కుటుంబ భరోసా పథకంలో భాగస్వాములు కావాలని

ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల అసోసియేషన్ అధ్యక్షుడు గంధం సురేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఫోటోగ్రాఫర్ ఆదాసు గోవర్ధన్ భార్య మానసకు రూ.1.80 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ ఆధ్వర్యంలో చనిపోయినవారి కుటుంబాలను



ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర భరోసా పథకం ప్రారంభించారని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మరణించిన 138 మంది ఫోటోగ్రాఫర్స్ కుటుంబాలకు దాదాపు రూ.3కోట్లు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ పథకంలో చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబంలో ఒక్కో పిల్లవానికి సంవత్సరానికి రూ.5వేలు, ఫోటో గ్రాఫర్ ఏదైనా ప్రమాదానికి గురైతే రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జగదీష్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణయ్య, జిల్లా కోశాధికారి పూట మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి జయరాం, జిల్లా కోశాధికారి భాస్కర్, జానకి రాములు, ఆంజనేయులు, సంజీవ, మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సయ్యద్‌పాషా, కార్యదర్శి చిరంబాబు, గ్యార యాదగిరి, మురళి, సతీష్, రాజు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను సందర్శించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

## విద్యార్థుల మౌలిక సదుపాయాలపై కలెక్టర్ ఆరా..

*కొండమల్లేపల్లి,4జులై,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లిలో పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించి, విద్యార్థులకు అందే సదుపాయాలపై ఆరా తీశారు. ముందుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి, అక్కడ విద్యార్థుల సంఖ్య, వసతులు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి, మంచాలు, బాత్రూంలు, అదనపు తరగతి



గదులు, డార్మేటరీ, తదితర విషయాలపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని, వారు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అనంతరం తెలంగా గిరిజన సంక్షేమ రెసిడెన్సిల్ బాలికల కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ శారదతో మౌలిక సదుపాయాలగురించి ఆరా తీశారు. మంచాలు, తాగునీటి సమస్య ఉందని 30 అదనపు టాయిలెట్లు, ఓహెచ్ఎస్ఆర్ కావాలని తెలిపారు. ప్రహరీగోడ ఇంకా పూర్తి కాలేదా అని అడిగారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల రీజినల్ కోఆర్డినేటర్ బలరాంనాయక్ ఉన్నారు.

## ఉద్యమాలతోనే బిసి హక్కుల సాధన సాధ్యం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 ప్రభాతవార్త*

బిసి సామాజిక అన్ని వర్గాల ఐక్య ఉద్యమాలతోనే బిసి హక్కుల సాధన సాధ్యమవుతుందని బిసి సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిసి భవన్ కార్యాలయంలో 7వ వార్డు బిసి సంక్షేమసంఘం యూత్ అధ్యక్షుడిగా వేములనాగేంద్రబాబు, 21వ వార్డు యూత్ అధ్యక్షుడిగా నిమ్మనగోటి శివకుమార్‌తోపాటు మండలంలోని బూరుగడ్డ మాచారం గ్రామ బిసి సంఘం యూత్ అధ్య క్షుడిగా తెల్లమేకల నరేష్ యాదవ్‌లకు నియామకపత్రాలు అందించి మాట్లాడుతూ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు దామాషా ప్రాతిపదికన రావాల్సిన నిధులు, పదవులు, సంక్షేమ పథకాలు అందడంలేదన్నారు. ప్రతి మండలకేంద్రంలో ఒక బిసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి బిసి విద్యార్థులకు ఉచిత వసతి, విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ప్రధాన కార్యద ర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, నాయకులు కడియాల అశోక్, యరగాని గురుస్వామి, కర్నె కృష్ణ, చిలకరాజు సైదులు, శెట్టి శ్రీనివాస్, కొట్టు శేఖర్, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, బండి నాగేశ్వరరావు, సత్యనారాయణ, మేకల సైదయ్య, ముత్యం నాగరాజు, జక్కుల వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ, ఆలేటి నవ్య, ముత్యం లక్ష్మి, కర్లకుంట లలిత పాల్గొన్నారు.



## సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



*కొండమల్లేపల్లి,4జులై,ప్రభాతవార్త:*

హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు మండల కేంద్రంనుండి శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్త లు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్‌మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. సభకు తరలినవారిలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు కైసర్‌ఖాన్, సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, గంధం సురేష్, లాలు నాయక్, మంగ్యానాయక్, ఏకుల సురేష్, జాగటి భాస్కర్, బొడ్డుపల్లి నిరంజన్, బాలునాయక్, అంబేద్కర్, రమేష్ నాయక్, ఉన్నారు.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

*మర్రిగూడ,4జులై,ప్రభాతవార్త:*

నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించడంకోసం కార్మిక వర్గం, ప్రజలు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవరం మర్రిగూడలో జరిగిన ఆశావర్కర్ల జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అముల చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను, సహజ వనరులను విదేశీ కార్పోరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెడుతుందని ఆంధోళన వ్యక్తం చేశధారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి 4లేబర్ కోడ్‌లుగా తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. మోడీ అనుసరిస్తున్న విధానాలపై ఈ నెల 9న జరిగే కార్మిక సమ్మెలో కార్మికవర్గం, ప్రజానీకం పెద్ద ఎత్తునపాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య, మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, పందుల పద్మ, అందుగుల యాదమ్మ, భీమనపల్లి అరుణ, కాలం సుజాత, ఎస్కె సైదాబి, కోయ మంజుల, రమావత్ జయమ్మ, కంసల్య, పొగాకు అలివేలు, మంగ, విజయమ్మ, ముత్యాలు, ధనమ్మ, బాలమణి, జాజాల అనిత, సిఐటియు నాయకులు సల్వోజు రామలింగా చారి, ఏరుకొండ రాఘవేంద్ర, తదితరులు పాలల్గొన్నారు.